




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్




### దుండిగల్‌లో డిప్యూటీ సీఎం

# భట్టి పర్యటన



3 లో

ఉన్నతాధికారులతో దుండిగల్ స్థల పరిశీలన చేసున్న ఉప ముఖ్యమంత్రి..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్,17):** తెలంగాణను ప్రపంచ పెట్టుబడుల ప్రధాన గమ్యస్థానంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2025 కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు వేగవంతంగా కొనసాగుతున్నాయి. పరిశ్రమల ప్రపంచ నాయకులు, అంతర్జాతీయ పెట్టుబడిదారులు, ఐటీ సంస్థల ప్రతినిధులు, దౌత్య ప్రతినిధులు సహా 1,300 మందికి పైగా ఉన్నత స్థాయి అతిథులు పాల్గొననున్న నేపథ్యంలో, సమ్మిట్ వేదికకు విస్తృత స్థలం అత్యవసరమైంది.

ఈ నేపథ్యంలో జిల్లాలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ మండలంలో ఉన్న సర్వే నంబర్లు 453, 454లోని 574 ఎకరాల ప్రభుత్వం భూభాగం సమ్మిట్ నిర్వహణకు అత్యంత అనుకూలంగా భావించబడుతోంది. దీనిని

- గ్లోబల్ సమ్మిట్-2025 వేదికగా 574 ఎకరాల స్థల పరిశీలన
- సర్వే నంబర్లు 453, 454 ప్రాంతంలో సమగ్ర సమీక్ష



**ఉప ముఖ్యమంత్రి భట్టికి ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్..**

పరిశీలించేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సోమవారం అక్కడకు చేరుకుని స్వయంగా పరిశీలన చేపట్టారు.వేదిక వ్యవస్థాపన సాధ్యత, రహదారి అనుసంధానాలు, పార్కింగ్ స్థలాలు, భద్రతా ఏర్పాట్లు, లాజిస్టిక్ అవసరాలపై ఆయన అధికారులు వద్ద నుండి సవివరమైన సమాచారం సేకరించారు. ఈ పరిశీలనలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, టీజీ ఐఐఐసీ అధికారులు,

### విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన

# భోజనాన్ని అందించాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



3 లో

విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 17):** మెనూ ప్రకారం, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్నం భోజనాన్ని అందించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం వికారాబాద్ గంగారం సాయి బాబా కాలనీ నందు మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ మరియు కొత్త గడి జిల్లా పరిషత్ హై స్కూల్ ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్నన భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకి పెట్టే భోజనం వంట చేయడం జరిగిందా లేదా అని పరిశీలించారు. వంట కి ఉపయోగించే వంట సామగ్రిని కలెక్టర్ పరిశీలించారు. ప్రతిరోజు మెను ప్రకారం రుచికరమైన భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి ప్యానల్ పని విధానాన్ని పరిశీలించారు.

# బాల్యానికి బంధం వద్దు

### జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 17) :** బాల్యానికి మూడు ముళ్ల బంధం వద్దని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. బాల్య వివాహ ప్రచార రథాన్ని ఆయన సోమవారం కలెక్టరేట్ వద్ద ప్రారంభించారు. మిగతా 2లో



ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి

### రోగులకు...

# రక్త పరీక్షల భారం..!

- వికారాబాద్ టీ హబ్‌కు సోకిన జబ్బు
- తరచూ యంత్రాల మొరాయింపు
- ఐదు రోజులుగా నిలిచిన డయాగ్నస్టిక్స్ సేవలు
- 50 ప్రభుత్వాసుపత్రులకు ఒకే ల్యాబ్, పెరిగిన లోడ్
- ప్రైవేటు డయాగ్నస్టిక్స్‌లను ఆశ్రయిస్తున్న రోగులు
- చేవెళ్ల పార్లమెంట్ కేంద్రంలో రక్త నిధి,టీ -హబ్ లేక ఇక్కట్లు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 17) :** నిరు పేదలకు రక్త పరీక్షల భారం తప్పడం లేదు. ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ డయోగ్నస్టిక్స్‌ను ప్రారంభించింది. ఈ కేంద్రాల్లో రక్త, మూత్ర, థైరాయిడ్, లివర్, కిడ్నీ, హార్మోన్, క్యాన్సర్ స్క్రీనింగ్, ఈసీజీ, అల్ట్రాసౌండ్, మామోగ్రామ్ వంటి 134 రకాల పరీక్షలు నిర్వహించేవారు. వేలకువేలు పెట్టి పరీక్షలు చేయించుకోలేని నిరుపేదలకు ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉండేవి. గత ఐదు రోజులుగా ఈ పరీక్షలు నిలిచిపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఖరీదైన ఈ పరీక్షలు చేయించుకోలేక సతమతమవుతున్నారు. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలోని 50 ప్రభుత్వాసుపత్రులకు ఒకే ల్యాబ్ వికారాబాద్‌లో ఉంటంతో రక్తపరీక్షల నిర్వహణ కష్టంగా మారింది. లోడ్ పెరగడంతో తరచూ యంత్రాలు మొరాయించడం పరిపాటిగా మారింది. చేవెళ్ల పార్లమెంట్ కేంద్రంలో తెలంగాణ డయోగ్నస్టిక్స్ కేంద్రంతో పాటు రక్తనిధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని చేవెళ్ల ప్రజలు కోరుతున్నారు. మిగతా 2లో

# రోగులకు... రక్త పరీక్షల భారం..!


చేవెళ్లలోని కమ్యూనిటీ ఆసుపత్రి


డయాలసిస్ కేంద్రంలో చికిత్సలు పొందుతున్న రోగులు


చేవెళ్లలో టెస్టులు చేస్తున్న టెక్నిషియన్

**మొదటిపేజీ తరువాయి...**
జాతీయ వైద్య ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) పథకంలో భాగంగా తెలంగాణ డయోగ్నస్టిక్స్ హబ్ సేవలు 2018 జనవరిలో ప్రారంభమయ్యాయి తొలుత హైదరాబాద్‌కే పరిమితమైన ఈ సేవలను ఆ తర్వాత అన్ని జిల్లాలకు విస్తరించాయి. ఉమ్మడి జిల్లాలో నినిరుపేదలక వైద్య పరీక్షల భారాన్ని తగ్గించేందుకు ఏర్పాటైన తెలంగాణ డయాగ్నస్టిక్స్ హబ్‌కు జబ్బు చేసింది. వీటి పనితీరు అస్తవ్యస్తంగా మారింది. గత ఐదు రోజులు నుంచి హబ్‌లో యంత్రాలు పని చేయడం లేవు. దీంతో రోగులలు పడరాని పాట్లు పడుతున్నారు. ప్రైవేట్ డయాగ్నస్టిక్ సెంటర్లకు పరుగులు పెడుతున్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోకి అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ కేంద్రం ద్వారా ఒకే సారి 57 రకాల రక్త, మూత్ర, అవయవాల పనితీరు వంటి పరీక్షలు ఉచితంగా చేస్తారు. గత కొన్నేళ్ల క్రితం ఈ కేంద్రాన్ని అందుబాలోకి తీసుకు వచ్చింది. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఏర్పాటు చేసిన ఈ తెలంగాణ డయోగ్నస్టిక్ హబ్ పరిధిలోకి రంగారెడ్డి జిల్లా ఆలూరు, చందనవెల్లి, చేవెళ్ల, చందనవెల్లి, కొందుర్గ, మొయినాబాద్, శంకర్‌పల్లి, వికారాబాద్ జిల్లా పరిధిలోని బషీరాబాద్, బంట్వారం, బొంరాస్‌పేట్, ధారూరు, చిట్యాల్, కొడంగల్, కుల్కచర్ల, కోట్‌పల్లి, మర్పల్లి, మోమిన్‌పేట్, పూడూరు, పరిగి, సిద్ధులూరు, తాండూరు, పెద్దేముల్, వికారాబాద్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులు తెలంగాణ డయోగ్నస్టిక్ హబ్ పరిధిలో ఉన్నాయి. వికారాబాద్, రంగారెడ్డి జిల్లాలోని 40 ప్రభుత్వ ఆసుపత్రులను ఈ ల్యాబ్‌కు అనుసందానం చేశారు. ఈ సెంటర్‌లో ఒకే సారి రక్త, మూత్ర, అవయవాల పనితీరు, థైరాయిడ్, లివర్, కిడ్నీ పనితీరు, కొలెస్ట్రాల్, చికున్‌గున్యా, మలేరియా, డెంగీ, టైఫాయిడ్, క్యాల్షియం, సిరమ్ క్రియటివ్, డీహెచ్‌డిఎల్, తహెచ్‌బీఎస్‌హెచ్‌జీ, ఎలక్ట్రరేట్స్, వంటి 57 రకాల పరీక్షలు చేస్తారు. వీటితో పాటు ఖర్చుతో కూడుకున్న టీ స్కాన్, 2-డీ ఈకో, అల్ట్రాసౌండ్, లాంటి స్కానింగ్ పరీక్షలు కూడ నిర్వహిస్తారు. ప్రభుత్వ ఆసుపత్రుల నుంచి నమూనాలను వికారాబాద్ జిల్లా కేంద్రంలోని డయోగ్నస్టిక్ సెంటర్‌కు చేరవేసేందుకు ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేశారు. మూడు రూట్లుగా విభజించారు. రక్త నమూనాలను పీహెచ్‌సీ, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, బస్తీదవాఖానాల నుంచి సేకరిస్తారు. ఈ నమూనాలను ఐస్‌బాక్స్‌లో పెట్టుకుని మధ్యాహ్నం 2 గంటల వరకు ల్యాబ్‌కు చేరుకుంటారు. ఆన్‌లైన్‌లోనే రోగి పేరు, బార్‌కోడ్, వివరాలను నమోదు చేస్తారు. పరీక్షలు చేసిన తర్వాత వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చుతారు. ఆయా పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, బస్తీదవఖానాల్లో ప్రింట్ తీసి రోగికి అందజేస్తారు. కానీ.. గత 5 రోజుల నుంచి పరీక్షలు చేయడం లేరు. నివేదికలు అందటంవు. రక్తనమూనాలు ఇచ్చిన రోగులంతా టెస్ రిపోర్టు కోసం ఎదురు చూస్తున్నారు. రక్త పరీక్షల ఫలితాలు ఆలస్యం జరుగుతుండటతో రోగుల రోగం కాస్త ముదిరి ప్రాణాలు పోయే దుస్థితి ఏర్పడుతోంది. రక్త పరీక్షల ఫలితాల కోసం ఎదరు చూసి చివరకు కొందరు రోగులు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. డబ్బు లేని నిరుపేదలు అవస్థలుపడుతున్నారు.

**ఇబ్బందుల్లో డయాలసిస్ పేషెంట్లు..**
చేవెళ్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లోని డయాలసిస్ కేంద్రంలో మూడు షిఫ్టుల్లో రోజుకు 15 మంది డయాలసిస్ చేయించుకుంటున్నారు. కానీ.. డయాలసిస్ చేయాలంటే.. ముందుగా సీబీపీ, ఆర్ఎఫ్‌టి, ఎల్ఎఫ్‌టి రక్తపరీక్షలు తప్పనిసరి. ఈ పరీక్షలు చేశాక వచ్చిన రిపోర్టు ఆధారంగా డయాలసిస్ చేస్తారు. కానీ.. సీబీపీ, ఆర్ఎఫ్‌టి, ఎల్ఎఫ్‌టి రక్తపరీక్షలు ప్రైవేట్‌లో రూ. 1,500 చెల్లించి చేయించుకుంటున్నారు. రోజు రోజుకు డయాలసిస్ రోగులు పెరుగుతున్నారు. కొత్తగా డయాలసిస్‌కు వచ్చే రోగులకు కనీసం ఫ్రిస్టలా చేసేందుకు డాక్టర్ లేదు. దీని కోసం నగరానికి పరుగులు తీస్తున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రిస్టలా చేయించుకునేందుకు 20 వేలకు పైగా ఖర్చు పెడుతున్నారు.

**రక్తనిధి కేంద్రాన్ని ఏర్పాట్లు చేయాలి..**
చేవెళ్ల ఆసుపత్రిలో ఆపరేషన్ల సంఖ్య పెరుగుతోంది. ఆపరేషన్ సమయంలో పేషెంట్‌కు రక్తం అవసరమైతే.. వికారాబాద్‌లోని ఏరియా ఆసుపత్రి కానీ.. లేదంటే.. హైదరాబాద్‌లోని వివిధ బ్లెడ్ బ్యాంకులకు పరుగులు పెట్టాల్సి వస్తుంది. చేవెళ్లలోనే రోగులకు అందుబాటులో రక్త నిధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

**ప్రైవేట్‌లో రక్తపరీక్షలు చేయిస్తున్నాం**
**: బల్వంత్‌రెడ్డి, కందాడ చేవెళ్ల మండలం**



నాభార్య శకుంతల డయాలసిస్ పేషెంట్. బయట డయాలసిస్ చేయిస్తే రూ. 2,500అయ్యాయి. చేవెళ్లలోని డయాలసిస్ సెంటర్‌లోడయాలసిస్ చేయిస్తున్నాను. గత ఐదు రోజుల నుంచి రోజు తప్పించి రోజు డయాలసిస్ చేయిస్తున్నాను. సీబీపీ, ఆర్ఎఫ్‌టి, ఎల్ఎఫ్‌టి టెస్టులు చేయిస్తేనే డయాలసిస్ చేస్తామని సెంటర్ నిర్వహకులు చెబుతున్నారు. ఈ టెస్టులు ప్రభుత్వ ఆసుపత్రిలో చేయడం లేదు. బయట చేయిస్తే రూ. 1,500 ఖర్చు అవుతుంది. ప్రైవేట్‌లో చేయిస్తున్నాము.

# కుల దురహంకారంతోనే హత్య

- పోలీసుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి
- కులాంతర వివాహ రక్షణ చట్టం తేవాలి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



**షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 17):** కుల వివక్షతో దారుణంగా దళితుడిని హత్య చేయడం వెనక పోలీసుల నిర్లక్ష్యం, ప్రభుత్వ వైఫల్యం నిండుగా ఉన్నాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ మండిపడ్డారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండలంలోని ఎల్లంపల్లి గ్రామంలో హత్యకు గురైన ఎర్ర రాజశేఖర్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్‌ను అర్ధరాత్రి కిడ్నాప్ చేసి హత్యకు పాల్పడి దారుణంగా దహనం చేయడం ఘోరమన్నారు. నెల రోజుల క్రితమే ఈ కేసు వ్యవహారం పోలీసుల దృష్టిలో ఉందన్నారు. అయినా బాధితుడి కుటుంబాన్నే టార్గెట్ చేసిన పోలీసులు వారిని బెతిరించడం జరిగిందన్నారు. వెంకటేశ్ మృతుడి ఇంటికి వెల్లి రాజశేఖర్‌ను బయటకు తీసుకువెల్లినపుడే అతని భార్య ఫిర్యాదు చేసినా విచారణలో పోలీసులు నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. తమ్ముడి ప్రేమకు సంబందించి అన్నను ఒకవైపు పోలీసులు వేదించడం, మరోవైపు యువతి తండ్రి హత్యకు పాల్పడటం దారుణమన్నారు. రాష్ట్రంలో కుల దురహంకార హత్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఆసిఫాబాద్‌లో శ్రావణి హత్య జరిగిందని, రాష్ట్ర వ్యాప్తంగా నేటికి 142 కుల దురహంకార హత్యలు జరిగాయన్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం గాని సీఎం గాని ఈ వ్యవహారంపై స్పందించక పోవడం దారుణం అన్నారు. ఇకనైనా దీనిపై శాసనసభలో చర్చించి కులాంతర వివాహాల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకరురావాలని డిమాండ్ చేశారు. నిందితులను కఠినంగా శిక్షించకపోతే పోలీసు స్టేషన్‌లను ముట్టడించడానికి వెనకాడబోమన్నారు. మృతి చెందిన రాజశేఖర్ కుటుంబానికి పోలీసులు రక్షణ కల్పించడంతో పాటు రూ. 50 లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పోలీసులు దళితులకు రక్షణ కల్పించకపోతే పర్యావసనాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు తీగల సాగర్, స్కైలాబ్ బాబు, జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, నర్సింహ్మ, డివిజన్ కార్యదర్శి ఎన్ రాజు, నాయకులు శ్రీను నాయక్, సాయిబాబు, కొంగరి నర్సింహులు, శ్రీకాంత్, ఈశ్వర్ నాయక్, బేరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# బాల్యానికి బంధం వద్దు


టోర్నమెంట్‌లో విజయం సాధించిన బాలికను సన్మానిస్తున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలకు చిన్నతనంలో వివాహాలు చేయొద్దని, బాల్య వివాహం చేసి వారి భవిష్యత్‌నునాశనం చేయొద్దని సూచించారు. జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా రూపుదిద్దడం మనందరి సామూహిక బాధ్యతని అన్నారు. అన్ని గ్రామాలు, మండలాలు, ప్రతి పాఠశాల, కళాశాలలో నిరంతరం అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, డీఆర్‌డీఏ పీడి శ్రీలత, బాలల సంక్షేమాధికారి ప్రవీణ్‌కుమార్, మహిళా సాధికార కేంద్రం అధికారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజావాణికి 22 ఫిర్యాదులు**
జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి 22 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదులు తిరిగి పునరావృతం కాకుండా చూడాలని తెలిపారు.

**గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లలో పొరపాట్లు జరగొద్దు..**
కందుకూరు మండలం మీర్కాన్‌పేట్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8,9 తేదీల్లో నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని అధికారులను అదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పేమెంట్‌లో జాప్యం చేయొద్దని తెలిపారు. మహిళా చాంపియన్ షిప్ టోర్నమెంట్‌లో గెలుపొంద్దిన అత్తాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని నందు, శివశంకర్‌ను అభినందించారు. నషా ముక్త్ భారత్ వాల్‌పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్ ఢీకొని ఒకరు మృతి, మరొకరికి గాయాలు



రోడ్డు ప్రమాదంలో చనిపోయిన మృతుడు నారాయణ

కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 17):పాఠశాల బస్ ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన కందుకూరు మండలంలో చోటు చేసుకుంది. సీఐ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం కేశంపేట మండలం బైర్‌ఖాన్‌పల్లి గ్రామానికి చెందిన కుమ్మరి నారాయణ(50), దన్నడి శేఖర్ యాదవ్‌లు మోటర్ సైకిల్‌పై కందుకూరు నుండి బైర్‌ఖాన్‌పల్లికి బయలు దేరుతుండగా మార్గమధ్యలో కందుకూరు మండలం జైత్వారం గ్రామ సమీపంలో సాయంత్రం 5 గంటలకు సమయంలో ఎదురుగా వస్తున్న స్కూల్ బస్సుడ్రైవర్ అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి బైక్‌ను ఢీకొనడంతో నారాయణకు తలకు తీవ్రగాయాలై అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. వెనుకాల కూర్చున్న శేఖర్ యాదవ్‌కు కాళ్లకు గాయాలు కాగా అంబులెన్స్‌లో ఆసుపత్రికి తర లించినారు. ప్రమాదంలో చనిపోయిన నారాయణ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మృతుని కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# మాదకద్రవ్య నిర్మూలనలో సమాజం పాత్ర కీలకం

● జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

● నశా ముక్త్ భారత్ అభియాన్‌లో ప్రమాణ స్వీకారం

● 'డ్రగ్-ఫ్రీ తెలంగాణ' లక్ష్యంగా జిల్లాలో విస్తృత చర్యలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్, 17):**

యువతలో మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు, వారి సృజనాత్మకతను వెలికితీయడానికి "నశా ముక్త్ భారత్ అభియాన్" (ఎన్ఎంబిఏ) లో భాగంగా దేశవ్యాప్త "స్లోగన్ రైటింగ్" పోటీలను నిర్వహించనున్నట్లు సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ ప్రకటించింది. ఎన్ఎంబిఏ 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జరగనున్న రెండు రోజుల ప్రత్యేక కార్యక్రమాల్లో ఇవి భాగంగా ఉంటాయి.

ఈ నేపథ్యంలో, మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం 'నశా ముక్త్ భారత్ అభియాన్' ప్రమాణ స్వీకార కార్యక్రమం జిల్లా పరిపాలన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల సిబ్బంది విస్తృతంగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా అధ్యక్షత వహించారు. ఉద్యోగులందరికీ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,..

"మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరి పాత్ర అత్యంత కీలకం. యువత, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, సమాజం ు అందరూ ఒకటై ముందుకు వచ్చినప్పుడే భవిష్యత్ తరాలు రక్షితంగా ఉంటాయి", అని అభిప్రాయపడ్డారు.

అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డీ. విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ,.. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పర్యవేక్షణను కఠినతరం చేయడం, మాదకద్రవ్యాల వినియోగాన్ని ముందుగానే గుర్తించడం, పునరావాస కార్యక్రమాలను బలోపేతం చేయడం అత్యవసరమని అన్నారు.



జిల్లా రెవెన్యూ అధికారిణి జేఎల్బీ హరిప్రియ మాట్లాడుతూ,.. జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్ సమస్య తగ్గేందుకు ఫీల్డ్ సిబ్బందితో సమన్వయం మరింత బలోపేతం చేయాలని సూచించారు.

జిల్లా సంక్షేమ అధికారి శారద సహా పలు శాఖల అధికారులు పాల్గొని, "2026 నాటికి తెలంగాణలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం కట్టుబడి పనిచేస్తాం. ప్రచారాలు, శిక్షణలు, పునరావాస చర్యలు, సమాజ భాగస్వామ్యాన్ని మరింత బలపరుస్తాం" అని ప్రతిజ్ఞ చేశారు.

'డ్రగ్-ఫ్రీ తెలంగాణ' సాధనలో తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని అధికారులు తెలిపారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటం, యువతను సరైన దారిలో నడిపించడం, అవగాహన పెంపొందించడం ప్రభుత్వం-సమాజాల పంచబాధ్యత అని వారు పేర్కొన్నారు.



## దుండిగల్‌లో డిప్యూటీ సీఎం భట్టి పర్యటన



**మొదటిపేజీ తరువాయి...** రెవెన్యూ మరియు మున్సిపల్ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ,.. "తెలంగాణ రైసింగ్ – విజన్ 2047" లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అంతర్జాతీయ పెట్టుబడుల కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం దృఢంగా ముందుకు సాగుతోంది. హైదరాబాద్‌కు ఉన్న మౌలిక వసతులు, అనుకూల వాతావరణం, నైపుణ్యంతో కూడిన మానవ వనరులు పెట్టుబడిదారులను ఆకర్షించే ప్రధాన బలం అని ఆయన పేర్కొన్నారు.

**డిప్యూటీ సీఎంకు ఘన స్వాగతం:** డిప్యూటీ సీఎం దుండిగల్‌కు రానున్నారని తెలిసిన వెంటనే స్థానిక కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో చేరుకున్నారు. జిల్లా కలెక్టర్ మను చౌదరి ఉప ముఖ్యమంత్రిని ఆహ్వానించగా, వెంటనే మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, దుండిగల్ మాజీ సర్పంచ్ గణేష్ తదితరులు శాలువా కప్పి ఘన సత్కారం అందించారు. ఉప ముఖ్యమంత్రి పర్యటనతో దుండిగల్ ప్రాంతం రాజకీయ చైతన్యంతో కిటకిటలాడింది.

### విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన

## భోజనాన్ని అందించాలి

**మొదటిపేజీ తరువాయి...**



స్టోర్ రూమ్‌ని పరిశీలించి బియ్యం నాణ్యతను చెక్ చేశారు. తాజా కూరగాయల తో విద్యార్థులకు భోజనం పెట్టాలని అధికారులకు ఆదేశించారు. పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య ఎంత అని, అందులో పదవ తరగతి చదివే విద్యార్థులు ఎంత మంది ఉన్నారని స్కూల్ ప్రిన్సిపాల్ ను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు పదవ తరగతి లో అన్ని సబ్జెక్టులలో ఎంత మేరకు పోర్షన్ జరిగిందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజు సాయంత్రం విద్యార్థులకి స్పెషల్ క్లాసులు చెప్తున్నారా, సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలన్నారు. పదవ తరగతి చదివే విద్యార్థులు అందరూ కూడా ఇప్పటి నుండే పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా విద్యా శాఖ అధికారి రేణుకా దేవి, ఎంఇఓ బాబు సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# సీపీఐ బస్సు జాతను జయప్రదం చేయాలి

**కొడంగల్, మేజర్‌న్యూస్ ( నవంబరు 17):**

సీపీఐ బస్సు జాతను జయప్రదం చేయాలని పార్టీ నియోజకవర్గ నాయకుడు సురేశ్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో సీపీఐ పోరాటాలు, త్యాగాలను నేటి యువతరానికి గుర్తు చేయడం కోసం గద్వాల్ జిల్లా కేంద్రంలో ప్రారంభమైన బస్సు జాత మంగళవారం ఉదయం 10 గంటలకు వికారాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని బస్సు జాతను జయప్రదం చేయాలని కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఏర్పడి వందేళ్లు అవుతున్న సందర్భంగా పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహిస్తూ దేశం కోసం, దేశంలో ఉండే సామన్యులు, పేద ప్రజలు, కార్మికులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన సంఘటనలు, త్యాగాలు, విజయాలను గుర్తు చేసుకుంటూ భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు, దేశాన్ని సమైక్యంగా నిర్మించేందుకు, పార్టీని బలోపేతం చేసేందుకు బస్సు జాత నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా వందేళ్ల సీపీఐ ఉత్సవాల్లో భాగంగా డిసెంబరు 26న తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాలో నిర్వహించే భారీ బహిరంగ సభను




నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బహిరంగ సభకు మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. నేడు ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిన సందర్భంగా ప్రజాస్వామ్యాన్ని, దేశాన్ని సగర్వంగా, సమైక్యంగా నిలిపేందుకు ఎర్రజెండా నాయకత్వంలో సీపీఐ ఆధ్వర్యంలో మరో పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు.

# ప్రతి సోమవారం రైతు అన్నదానం - మూడో విడత ప్రారంభం

● "దాతలు ముందుకు వస్తే మరింత మందికి సేవలు అందిస్తాం" - ఇంద్రపాల భవాని

● కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రైతు పరిరక్షణ సమితి సేవా కార్యక్రమం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(నవంబర్,17):

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మూడో విడత 'రైతు అన్నదానం' కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణి కోసం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సందర్శకులు ఈ అన్నదానాన్ని వినియోగించుకొని సంతృప్తి వ్యక్తం చేశారు.



ఈ సందర్భంగా సమితి అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని మాట్లాడుతూ,..ప్రతి సోమవారం ప్రజావాణి కోసం వందలాది మంది వస్తారని, వారిలో కనీసం కొంతమందికైనా తమ సమితి నుండి భోజనం అందించడం తనకు సంతోషకరమని అన్నారు."ప్రభుత్వం ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఐదు రూపాయలకే భోజనం కార్యక్రమం ప్రారంభిస్తే మరింత మంది ప్రజలకు ఉపయోగపడుతుంది. దీనిపై త్వరలో వినతిపత్రం అందజేస్తాం" అని తెలిపారు.

సమితి ప్రధాన కార్యదర్శి ఇంద్రపాల సత్యనారాయణ మాట్లాడుతూ,..

గత మూడు వారాలుగా తమ శక్తి మేరకు రోజుకు సుమారు వందమందికి అన్నదానం అందిస్తున్నామని చెప్పారు."ఇంకా కొందరు దాతలు ముందుకు వస్తే మరింత మందికి సేవలందించే అవకాశం ఉంటుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు.దాతలు ఫోన్ పే / గూగుల్ పే ద్వారా సహాయం అందించవచ్చని, సమితి సంప్రదింపు నంబర్ 90320 88236 అని వివరించారు. మూడో విడత అన్నదాన కార్యక్రమానికి జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఫారుక్, సామాజిక కార్యకర్త రచన రెడ్డి సహకరించారని, వారందరికీ సమితి తరపున ధన్యవాదాలు తెలిపారు.

సమితి సభ్యుడు అరుణ్ కుమార్ మాట్లాడుతూ,..

"ప్రతి సోమవారం రైతు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది. భోజనం స్వీకరించిన వారు హర్షం వ్యక్తం చేయడం మాకు ప్రేరణగా మారుతోంది" అని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంబాల మల్లేష్, ఎం.డి. రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 19న అభివృది పనులు ప్రారంభం....



**మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 17) :**

మణికొండ మున్సిపాలిటీలో ఈ నెల 19వ తేదిన మొత్తం 121.50 కోట్ల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ఆయా అభివృద్ధి పనులను మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పనులను పరిశీలించామన్నారు. ఈ అభివృద్ధి పనులను ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటి శాఖ మంత్రి వర్యులు దుద్దిళ శ్రీధర్‌బాబు, శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా పైలాన్ ఆవిష్కరిస్తామని అన్నారు. అనంతరం నూతన మున్సిపల్ భవన ప్రాంగణంలో జరుగనున్న ప్రజాపాలన సభలో పాల్గొననున్నారు.

# అట్టడుగు వర్గాలకే కాంగ్రెస్ తొలిప్రాధాన్యం

### ఇందిరమ్మ ఇళ్లల్లో దీపం వెలిగించిన కిచ్చెన్న

**● కొత్త ఇంట్లోకి అడుగుపెట్టిన ఇందిరమ్మ లబ్దిదారులు**

మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు 17) నాడు ఇందిరమ్మ నుంచి నేటి సీఎం రేవంత్ రెడ్డి వరకు అట్టడుగు వర్గాలకే తొలిప్రాధాన్యం ఇవ్వాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం తుక్కుగూడ మున్సిపాలిటీ బాసగూడ, మహేశ్వరం మండలం నాగారం పడమటితండా, కందుకూరు పట్టణంలో నూతనంగా ఇందిరమ్మ ఇళ్లల్లో గృహప్రవేశం చేసిన లబ్దిదారులను ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. సొంత ఊర్లో సొంత కుటుంబ సభ్యులతో ఉండేలా ఇందిరమ్మ ఇళ్లకు రూ.5లక్షలు ఇస్తున్నామని చెప్పారు. ఊరు బయట ఎక్కడో కడితే డబుల్ బెడ్ రూమ్స్ కు వెళ్లేందుకు ఎవరూ ఇష్టపడలేదని గుర్తు చేశారు. ఇందిరమ్మ కాలనీలను కట్టించిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు.ఏటా 3500 బడుగు, బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పారు. మేలు, కూలీలు, మెటీరియల్ కొరత లేకుండా ఉండేందుకు విడతలవారీగా పేదలకు గూడు కట్టిస్తామని కిచ్చెన్న హామీ ఇచ్చారు. ఇల్లు లేని అమ్మ ఉండకుండా చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్ నేతలపై



ఉందన్నారు లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారి ఇందిరమ్మ లబ్దిదారులతో కలిసి గృహప్రవేశం చేసి... పేదోడి ఇంట దీపం వెలిగించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కర్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన



బేటి బచావో- బేటి పడావో కార్యక్రమంలో మాట్లాడుతూన్న సిడిపీవో శాంతిశ్రీ

**మహేశ్వరం,మేజర్ న్యూస్ (నవంబరు 17) :**
బాల్య వివాహాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, నేరాలకు సహకరించిన వారికి కూడ శిక్ష పడుతుందని మహేశ్వరం సిడిపీవో శాంతిశ్రీ అన్నారు. సోమవారం తుక్కగూడ మునికసపాలిటీ రావిర్యాల జిల్లా పరిషత్ హై స్కూల్ లో బేటి బచావో-బేటి పడావో కార్యక్రమంలో భాగంగా విద్యార్ధులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..
చిన్న వయస్సులో పెళ్లి చేసుకోవటంతో కుటుంబ వ్యవహారాల పై అవగాహన లేక పోవడంతో కలహాలు ఏర్పాడడం జరుగుతుందని తెలిపారు.బాల్య వివాహాల వయస్సు బాలికలకు 18 సంవత్సరాలు బాలురకు 21 సంవ త్సరాలు ఉండాలని తెలిపారు.బాల్య వివాహాలకు పాల్పడితే 1098,100 నెంబర్లకు కాల్ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సత్యనారయణ,సుపర్వైసర్ విద్యావతి, డాక్టర్ తేజ,ప్రధానో పాధ్యాయులు హరిప్రియ, స్వరుప, అంగన్‌వాడి టీచర్ పావని, కవిత, దేవమ్మ,విజయ, ఉపాధ్యాయులు విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం

**● సుద్దపల్లిలో మతిచెందిన గ్యార రాములు కుటుంబానికి బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు ఆర్థిక సహాయం**

**మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 17):** మాడ్గుల మండలం సుద్దపల్లి నిరుపేద దళిత కుటుంబానికి చెందిన గ్యార రాములు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు కొప్పుల శివకుమార్‌గౌడ్ కోరారు. మృతుడి కుటుంబానికి బిఆర్ఎస్ గ్రామకమిటి అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సుద్దపల్లి గ్రామానికి చెందిన గ్యార రాములు గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ శనివారం మృతిచెందాడు. ఈమేరకు విష యం తెలుసుకున్న బిఆర్ఎస్ గ్రామాధ్యక్షులు శివకుమార్‌గౌడ్, గ్రామ నాయకులు కొప్పుల శ్రీరాములుగౌడ్‌లు సోమవారం స్థానికులు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి మృతుడి కుమారులు గ్యార అంజయ్య, మల్లేష్, వారి కుటుంబీకులను పరామర్శించారు. అనంతరం శివకుమార్‌గౌడ్ 3వేల రూపాయలు, శ్రీరాములు గౌడ్ 2వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్యార రాములు కుటుంబీకులకు అందజేసి భరోసానిచ్చారు. మృతుడి కుటుంబీకులను పరామర్శించినవారిలో



మృతుడి కుటుంబీకులకు ఆర్థిక సహాయం అందిస్తున్న బిఆర్ఎస్ గ్రామాధ్యక్షులు

మాజీ ఎంపిటిసి రామస్వామి, నాయకులు కొప్పుల భరత్‌గౌడ్,తోట శ్రీనివాస్, పందుల శ్రీకాంత్‌గౌడ్, పందుల అబ్బయ్య తదితరులు ఉన్నారు.

# జన నివాసాలకు దూరంగా వైన్స్‌షాపులు ఏర్పాటు చేయాలి

**– ఎక్సైజ్ సీఐకి ఫిర్యాదు చేసిన కేశంపేట గ్రామస్తులు**

**కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 17):** కేశంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేయబోయే కొత్త వైన్‌షాపులను జన నివాసాలకు దూరంగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు షాద్‌నగర్ ఎక్సైజ్ సీఐ శేఖర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం వైన్స్‌షాపులు కేశంపేట-షాద్‌నగర్ ప్రధాన రహదారికి పక్కనే నిర్వహిస్తుండడంతో నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీ రోడ్డుపై మద్యం సేవించిన వ్యక్తులు ప్రమాదాలకు గురవుతురని, కొందరు వ్యక్తులు మృత్యువాత పడ్డ సంఘటనలు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతే కాకుండా మందు ప్రియులతో షాపుల చుట్టుపక్కల నివాసముండే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు సీఐకి వివరించారు. డిసెంబర్‌లో కొత్తగా ఏర్పాటు చేయబోయే వైన్స్‌షాపులను గ్రామానికి దూరంగా ఉండే విధంగా చూడాలని సీఐని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి ముల్తుంకార్ శివాజీ, గ్రామస్తులు నక్క చంద్రశేఖర్, శివగౌడ్, శంకర్‌చారి, శ్రీనివాస్‌చారి, మహేష్,



జన నివాసాలకు దూరంగా వైన్స్‌షాపులు ఏర్పాటు చేయాలని కోరుతూ షాద్‌నగర్ ఎక్సైజ్ సీఐకి ఫిర్యాదు చేస్తున్న కేశంపేట గ్రామస్తులు

మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## కేశంపేటలో అయ్యప్పలకు నిత్యాన్నదానం



కేశంపేటలో అయ్యప్పలకు అన్నదానం చేస్తున్న గ్రామస్తులు.

**కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 17):** కేశంపేట మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణంలో మండల అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో అయ్యప్పస్వాములకు నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం అన్నదానం చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని గ్రామానికి చెందిన తలసాని యాదిరెడ్డి-మాధవి, తలసాని ప్రవీణ్‌రెడ్డి-లత దంపతులు అన్నదానం చేశారు. దేవాయలంలో స్వాములు ప్రత్యేక పూజల అనంతరం అన్నదాన ప్రభువు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు తిరుమలయ్యగౌడ్, రమణారెడ్డి, రమేష్, శ్రీకాంత్‌రెడ్డి, స్వాములు శివ, యుగంధర్, మనోహర్‌గౌడ్, గోపాల్‌యాదవ్, పవన్‌కుమార్‌రెడ్డి, పాండు, గ్రామస్తులు పాండుగౌడ్, అమరేష్‌యాదవ్, దామోదర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి,పాల్గొన్నారు.

## నిరుపేదల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**● ఏఎంసీ డైరెక్టర్ కరుణాకర్**



కొండారెడ్డిపల్లిలో లబ్దిదారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రారంభిస్తున్న ఏఎంసీ డైరెక్టర్ కరుణాకర్, తదితరులు

**కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 17):** నిరుపేదల అభివృద్దే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని షాద్‌నగర్ ఏఎంసీ డైరెక్టర్ కరుణాకర్ అన్నారు. కేశంపేట మండలం కొండారెడ్డిపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను సోమవారం ఆయన లబ్దిదారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలందరికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని, లబ్దిదారులు సకాలంలో ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇండ్ల లబ్దిదారులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కరుణాకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి స్వరూప్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిప్పిశెట్టి సుదర్శన్, నాయకులు పల్లె బాలీశ్వర్, శివకుమార్, లింగం, వట్టెల లింగం, మల్లేష్, మల్లేష్‌గౌడ్, తుమ్మల గోపాల్, పాల్గొన్నారు.

## వసతి గృహాలను తనిఖీ చేయండి

**జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్**



**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 17) :** వసతి గృహాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణపై సబంధిత ప్రత్యేక అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేకాధికారులు వారికి కేటాయించిన మండలాల్లోని వసతి గృహాల్లో హెల్త్, సానిటేషన్, న్యూట్రిషన్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. షెడ్యూల్ ప్రకారం వైద్యపరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి హెల్త్ ప్రొఫైల్ కార్డును రూపొందించి అందులో వివరాలను నమోదు చేయాలని సూచించారు. రాత్రి వేళలో విద్యుత్‌కు అంతరాయం లేకుండా చూడాలన్నారు. డైనింగ్‌హాల్, టాయిలెట్స్, స్టడీ రూమ్స్, కిచెన్‌షెడ్ పరిసరాల్లో సానిటేషన్ చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్సీ వెల్ఫేర్ అధికారి రామారావు, ఎస్టీ వెల్ఫేర్ అధికారి రామేశ్వరిదేవి, బీసీ సంక్షేమాధికారి కేషురామ్, మైనారిటీ సంక్షేమాధికారి నవీన్‌కుమార్, సంబంధితశాఖ అధికారులు, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

# పదో తరగతి బాలికకు కరెంట్ షాక్



చికిత్స పొందుతున్న విద్యార్థి వాణి శ్రీ

- తాండూరు ఆసుపత్రికి తరలింపు
- తప్పిన ప్రమాదం... మంబాపూర్ పాఠశాలల్లో ఘటన

పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 17):

పది తరగతి బాలికకు కరెంట్ షాక్ తగిలిన సంఘటన సోమవారం వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలంలో చోటుచేసుకుంది. కరెంట్ షాక్‌తో బాలికకు ఏలాంటి ప్రమాదం చోటుచేసు కోకపో వడంతో ఉపాధ్యాయులు, తల్లి తండ్రులు ఉపిరి పీల్చుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.పెద్దేముల్ మండల రుక్మాపూర్ గ్రామానికి చెందిన రవికుమార్ కుతూరు వాణి శ్రీ .పెద్దేముల్ మండల మంబాపూర్ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుతుంది. సోమవారం మధ్యాహ్నం భోజనం విరామం తరువాత తోటి విద్యార్థులతో గదిలో ఉంది. పాఠశాల గది డోర్ పక్కన ఉన్న యూపీఎస్ బ్యాటరీల వద్ద అనుకోకుండా వాణీ శ్రీ కరెంటు షాక్ తగిలింది. ఈ సమయంలో ఉపాధ్యాయులు బోజనం చేస్తున్నారు. వాణీ శ్రీ కి కరెంట్ షాక్ తగిలిన తరువాత పది నిమిషాలకు అస్వస్థతకు గురైంది. వెంటనే తోటి విద్యార్థులు ఉపాధ్యాయులకు సమాచారం ఇచ్చారు. వెంటనే పాఠశాల ప్రదానోపాధ్యాయులు శ్రీనివాస్ వెంటనే తన కారుల్లో తాండూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, చికిత్స చేయించారు. కోంత సేపు తరువాత వాణీ శ్రీని పాఠశాలకు తీసుకెళ్లాడు. బాలికకు ఏలాంటి ప్రమాదం జరుగక పోవడంతో ఉపాధ్యాయులు, తల్లి తండ్రులు ఉపిరి పీల్చుకున్నారు.పాఠశాల ఉపాధ్యాయులు వెంటనే యూసీఎస్ కరెంటు బోర్డుకు మరమ్మత్తు చేయించారు. షాక్ తగులుతుందని తెలియక వైరును ముట్టుకున్నానని బాలిక తెలపింది.నాకు భయంతో పాటు వణుకు రావడంతో ఉపాధ్యాయులకు, నా స్నేహితులు విషయం చేప్పారని ఆమే తెలపింది. కాగ కరెంటు షాక్ తగిలి పదో తరగతి విద్యార్థి ఆసుపత్రికి తరలించడంతో ఉపాధ్యాయులు భయందోళనకు గురయ్యారు. దీంతో మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులు కూడ కరెంటు విషయంలో జాగ్రతలు తీసుకున్నారు.



కరెంటు తగిలిన యూపీఎస్ బోర్డు ఇదే.




పెద్దేముల్ మండల మంబాపూర్ పాఠశాల

# వృద్ధాప్య హోమ్‌లో హెల్త్ క్యాంప్

- సందర్శించిన డిఎం
ఎచ్ డి. స్వర్ణ కుమారి

వికారాబాద్ మేజర్ న్యూస్ (నవంబర్ 17): వికారాబాద్ పట్టణంలోని ఎన్నెపల్లిలో గల ప్రియదర్శిని వృద్ధాప్య హోమ్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ క్యాంపును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి. స్వర్ణ కుమారి సందర్శించి స్వయంగా వృద్ధులను పరీక్షించి ఆరోగ్య సమస్యలను తెలుసుకొని మందులు అందించారు. అంతేకాక ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకుల విన్నపం మేరకు ప్రతి నెల ఒకరోజు హెల్త్ క్యాంప్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఓల్డ్ ఏజ్ హోమ్ లో 36 మంది వృద్ధులు ఉన్నారు. వీరందరికీ కూడా పరీక్షలు నిర్వహించి సూచించిన మందులు ఇవ్వడం జరిగినది. అంతేకాక వృద్ధుల క్షేమ సమాచారము వారికి అందుతున్న సేవలు వారిదైనందిన జీవితంలో ఆరోగ్యంగా ఉండడం కోసము ప్రతిరోజు యోగ సాధన చేయాలని, హోం పరిసరాలలో ఉదయము, సాయంత్రము నడక, వారమునకు ఒకసారి ఫిజియోథెరపీ సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ ఓల్డ్ ఏజ్ హోమ్ లో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల వృద్ధులు మరియు ఇతర రాష్ట్రాల వారు కూడా ఉన్నారు. వీరి పట్ల సేవా భావంతో, దయార్ద్రవృదయంతో ఉండాలని నిర్వాహకులకు సూచించారు. వృద్ధుల కాలక్షేపం కొరకు వారి వారి డార్మిటరీ రూములలో టీవీలు ఉండే విధంగా చూడాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరు కూడా వృద్ధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా, వేధింపులకు గురి చేయకుండా జాగ్రత్తగా చిన్నపిల్లల వలె చూసుకోవాలని తెలిపారు. అనంతరం మహిళా శిశు సంక్షేమ శాఖ రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించి వృద్ధాశ్రమంలో అతికించారు. ఈ హెల్త్ క్యాంపులో డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ కృప, డిప్యూటీ డెమో శ్రీనివాసులు, మహేష్ కుమార్ , వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, ఓల్డ్ ఏజ్ హోం నిర్వాహకులు శివ కిషోర్, వంశీ అరుణకుమారి పాల్గొన్నారు.



హెల్త్ చెకప్ చేస్తున్న డిఎం ఎచ్ఓ స్వర్ణ కుమారి

# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- ప్రజావాణికి 80 ఫిర్యాదులు
- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 17):

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లాఅదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు.సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 80 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ సుదీర్, డి ఆర్ ఓ మంగీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

## కండ్లపల్లికి టీచర్‌ను నియమించండి



పూడూర్ మేజర్ న్యూస్(నవంబర్ 17): పూడూర్ మండల పరిధిలోని కండ్లపల్లి గ్రామంలోని ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాలకు నూతన ఉపాధ్యాయులను నియమించాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని డిఈ సూపరెడ్డెంట్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని అన్నారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఉపాధ్యాయురాలు బదిలీపై వెళ్లడంతో ఆ స్థానం ఖాళీగా ఉందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి వెంటనే కండ్లపల్లి గ్రామానికి ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, శ్రీశైలం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు పట్టణాన్ని సుందరికరణ పట్టణంగా తీర్చి దిద్దుదాం

- ప్రతి వార్డులో మౌలిక సదుపాయాలు కల్పిద్దాం
- మున్సిపల్ అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 17): తాండూరు పట్టణాన్ని సుందరికరణ పట్టణంగా తీర్చి దిద్దుదాం అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు మున్సిపల్ అధికారులతో సోమవారం నాడు హైదరాబాద్ నగరంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బుయ్యని సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... మున్సిపల్ పరిధిలోని మూపై ఆరు వార్డులల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి అని అన్నారు. మున్సిపల్ లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే అరా తీశారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై దృష్టిసారించాలి అని పేర్కొన్నారు. వార్డులల్లో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి అని అన్నారు. చెత్త సేకరణ, విద్యుత్ దీపాలగురించిప్రత్యేక శ్రద్ధ పెట్టాలి అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సూచించారు అన్నీ రంగాలలో తాండూరు పట్టణాన్ని అభివృద్ధి లోకి తీసుకెళ్లాలి అని అన్నారు ఈ సమావేశం లో మున్సిపల్ కమిషనర్ యాదగిరి, వివిధ విభాగల అధికారులు పాల్గొన్నారు.

## దర్గాను యథాస్థానంలో ఏర్పాటు చేయాలి




కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 17): కొడంగల్ పట్టణంలో రోడ్డు విస్తరణలో తొలగించిన మహిబూబ్‌సుభానీ దర్గాను యథాస్థానంలో ఏర్పాటు చేయాలని ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్ అన్నారు. సోమవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో తొలగించిన మహిబూబ్‌సుభానీ దర్గా, స్మశాన వాటికల విషయంపై హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా దర్గాను యథాస్థానంలో ఏర్పాటు చేసేందుకు హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. హామీ ఇచ్చినా... నేటి వరకు అధికారులు చర్యలు తీసుకోకపోవడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా దర్గా యథాస్థానంలో ఏర్పాటు, స్మశాన వాటికలకు ప్రహరీ నిర్మాణాలను చేపట్టాలన్నారు. లేని పక్షంలో ఎంఐఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామన్నారు. సమావేశంలో ఎండీ.సర్తాజ్ హుసేన్, షేక్ రుమా, సయ్యద్ ముస్తఫా, ఎండీ.అజహర్, ఎండీ.అమేర్ హుసేన్, ఎండీ.రెహన్, ఎండీ.షనావాజ్, సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రి పాల్గొన్నారు.

# దైవచింతన, భక్తిభావాలతోనే సమాజంలో శాంతి



- అన్మాస్‌పల్లి రామేశ్వర వీరాంజనేయ జ్ఞాన సరస్వతీ ఆలయంలో ఘనంగా కార్తీకమాస చివరి సోమవార పూజలు
- ఆలయకమిటీ చైర్మన్ కార్పోలు లీలాలక్ష్మారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు

**కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 17):** దైవచింతన, భక్తిభావాలతోనే సమాజంలో శాంతి వెల్లివిరుస్తుందని సొసైటి ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ వ్యవస్థాపకు రాలు, రామేశ్వర వీరాంజనేయ జ్ఞాన సరస్వతీ ఆలయకమిటి చైర్మన్ కార్పొలు లీలాలక్ష్మారెడ్డి అన్నారు. సమాజహితాన్ని కాంక్షించి ప్రతి ఒక్కరు భక్తిభావాలను అలవర్చుకోవాలని ఆమె కోరారు. కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి రామేశ్వర వీరాంజనేయ స్వామి జ్ఞాన స్వరస్వతి క్షేత్రంలో కార్తికమ మాస చివరి సోమవారం సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కార్పోలు లీలాలక్ష్మారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

కార్యక్రమంలో భాగంగా మల్కాజిగిరి షిరిడీ సాయి బాబా భజన మండలి వారి భజన కీర్తనలు, హనుమాన్ చాలీసాతో పాటు ఎల్లికంటి జ్ఞాన ప్రసూనా శర్మ భక్తి కీర్తనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా లీలాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జీవిస్తూ, సమాజహితం కోసం పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల భక్తులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలి

–ప్రభుత్వ ఛీప్ విప్ మహేందర్‌రెడ్డి




**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 17):** మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలని ప్రభుత్వ ఛీప్ విప్ డా.పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి జనరల్ ఆసుపత్రి వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం (2025–2026) విద్యార్థులకు వైట్‌కోట్ సెరిమని క్యాడవరిక్ ఓత్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర పట్నం మహేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ.... వైద్య వృత్తి నేటి కాలంలో ఎంతో గొప్పగా అనిపించినా విద్యార్థులు సేవాభావంతో మెలగాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలతో వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవటం కోసం తపించాలన్నారు. ఎన్నో జన్మలనెత్తితే తప్ప మానవ జన్మరాదని ఇలాంటి పరిస్థితుల్లో మానవాళికి మంచి చేయాలనే దృక్పథం, ఆలోచన ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ జోయారాణి, మెడికల్ సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ గౌరీ, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వర్‌రావు, జీఎం నాగేశ్, ఎంజీఎం రవివర్మ, సీఓఓ అజీమ్ తదితరులు ఉన్నారు.

# నిబంధనలు పాటించని వాహనదారులపై చర్యలు తప్పవు

- వాహనాల తనిఖీలో నందిగామ సి.ఐ ప్రసాద్



వాహనాలను తనిఖీ చేసి వాహనదారులకు సూచనలిస్తున్న సి.ఐ ప్రసాద్

**నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 17):** నిబంధనలు పాటించని వాహనదారులపై చర్యలు తప్పవని నందిగామ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్సాద్ హెచ్చరించారు. వాహనదారులంతా విధిగా తమ తమ వాహనాల ధృవపత్రాలు కలిగి వుండడంతో పాటు హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించి రోడ్డు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ మేరకు నందిగామ మండల కేంద్రంలోని బైపాస్ మేకగూడా రోడ్డుపై సోమవారం ఎస్ఐలు దేవరాజ్, యాదయ్య, పోలీస్ సిబ్బందితో కలిసి సి.ఐ వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండడంతో పాటు మైనర్లకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వవద్దని, అలాగే సరైన పత్రాలు లేని వాహనాలను, నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డు పై నడిపిస్తే సీజ్ చేస్తామని తెలిపారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, వాహనాలకు ఉన్న పెండింగ్ చలాన్లు చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు గోపాల్, శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది రాములు నాయక్ శ్రీరాములు, ముఖిద్, బాలకృష్ణ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బంజారాలను ఎస్టీ జాబితాలో నుండి తొలగించాలన్న కుట్రలను తిప్పికొట్టాలి

- గిరిజన సంఘం నాయకులు సభావట్ మల్లేష్‌నాయక్



**కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 17):** బంజారాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనే కుట్రపూరిత ప్రయత్నాలను వ్యతిరేకిస్తూనెల 18న గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఛలో ఢి ల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గిరిజన సంఘం నాయకులు, ఐక్యతా ఫౌండేషన్ సభ్యుడు సభావట్ మల్లేష్‌నాయక్ తెలిపారు. ఆదివాసి, బంజారాల మధ్య విభేధాలు సృష్టిస్తూ చిచ్చుపెట్టేలా ఆదిలాబాద్ ఎంపి సోయం బాబురావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్‌రావులతో పాటు మరికొందరు కుటిల యత్నాలు సాగిస్తున్నట్లు ఆయన విమర్శించారు. ఈ మేరకు సోమవారం మల్లేష్‌నాయక్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ గిరిజన బంజారాలను ఎస్టీ జాబితాలో నుండి తొలగించాలన్న కుటిల నాయకులకు శాంతియుతంగా, ప్రజాస్వామ్యపద్ధతిలో సమాధానం చేప్పడానికి గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి గిరిజన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గిరిజన విద్యార్థి, యువజన, మహిళా సంఘాలతో పాటు తాండ తాండ నుండి గిరిజనం తరలిరావాలని మల్లేష్‌నాయక్ కోరారు.

# భవిత సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

- రూ. 9.58లక్షల నిధులు మంజూరు
- మండల విద్యాధికారి ఎం రాందాస్



భవిత సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మండల విద్యాధికారి రాందాస్

**మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 17) :** మండలంలోని రంగాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో భవిత సెంటర్ భవన నిర్మాణానికి మండల విద్యాధికారి ఎం రాందాస్ సోమవారం శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణానికి సమగ్ర శిక్షా అభియాన్ నుండి రూ. 9.58 లక్షలు మంజూరు అయినట్లు మండల విద్యాధికారి రాందాస్ తెలిపారు. దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక బోధన, శారీరక వైకల్యం ఉన్న వారికి ఫిజియోథెరఫి వంటి సేవలు అందించుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలానికి భవిత కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు నిర్మలా, భవిత ఉపాద్యాయులు కె. సత్యనారాయణ, ఉపాధ్యాయులు గోపాల్, సీఆర్‌పీ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గజాతరలో జర్నలిస్టులకు ఘన సన్మానం

- జాతర విజయవంతానికి జర్నలిస్టుల కృషి వెలకట్టలేనిది
- మాజీ సర్పంచ్ కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి
- ఆలయ కమిటీ చైర్మెన్ అనంగళ్ల యాదయ్య, సభ్యులు



బుగ్గజాతరలో స్థానిక జర్నలిస్టులను సన్మానిస్తున్న ఆలయ కమిటీ చైర్మెన్, సభ్యులు

**మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 17) :** మండలంలోని ఆరుట్ల గ్రామ సమీపంలో జరుగుతున్న బుగ్గజాతరలో సోమవారం స్థానిక జర్నలిస్టులను మాజీ సర్పంచ్ కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మెన్ అనంగళ్ల యాదయ్య, సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ నెల 5న ప్రారంభమైన జాతర 20వ తేదిన ముగుస్తుందని వారు తెలిపారు.

జాతర విశిష్టతను, బుగ్గజాతర ప్రత్యేకతను సమాజానికి తెలియపరుస్తున్న జర్నలిస్టుల కృషి వెలకట్టలేనిదని వారు కొనియాడారు. అనంతరం స్థానిక జర్నలిస్టులను శాలువతో ఘనంగా సన్మానించి లడ్డూ ప్రసాదంను అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులు వెదిరే రమణారెడ్డి, దాసరమోని రమేష్, మానుపాటి వెంకటేష్, ఎన్నుదుల సురేష్, గ్రామస్థులు మార సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరు లక్షల 20 వేల చేప పిల్లలు పంపిణి...

- మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం పెద్ద పీఠ
- కోటపల్లి ఏఎంపీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి



చేప పిల్లలను పంపిణి చేస్తేన్న కోటపల్లి ఏఎంపీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 17)**: రాష్ట్ర ప్రభుత్వం మత్స్యసహకార సంఘాలకు ఉపాధి కోసం పెద్ద పీఠ వేస్తుందని కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నారాయణరెడ్డి అన్నారు. సోమవారం పెద్దేముల్ మండలంలో 63 చెరువులకు ఆరు లక్షల 20వేల చేప పిల్లలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నారాయణరెడ్డి మాట్లాడుతూ మత్స్యసహకార సంఘాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కోట్ల రుపాయల నిధులు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు.



పెద్దేముల్ మండలంలోని 37 గ్రామ పంచాయతిలల్లోని, 63 చెరువులకు ఆరు లక్షల 20వేల చేప పిల్లలు పంపిణి చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో ఉన్న మత్స్య కారుల అన్ని విధాల అభివృద్ధి చెంది, ఉపాధి పోందాలన్న ఉద్దేశంతో ప్రతి ఏటా లక్షల చేప పిల్లలను మత్స్యకారులను అందచేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం మత్స్యకారులు కల్పిస్తున్న ఆవకాశాలను ప్రతి ఒక్కరు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని నారాయణరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మరళీధర్ ఫీషరీష్ ఇన్‌చార్జీ, మత్స్యకార సంఘం జిల్లా డైరక్టర్ నర్సిములు, గోపాలకృష్ణ, దేవాలయ చైర్మన్ ముదిని రాములు, గ్రామ ప్రజలు బంద్యప్ప, శ్రీనివాస్, ఆంజప్ప, చాపల వెంకటయ్య, కూరటి బాలయ్యతో పాటు పలు గ్రామాల పంచాయతి కార్యదర్శులు తదితరులు పాల్గోన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను అధికారుల తనికీలు

- మద్యాహ్న భోజనం బియ్యం,
- పాడుబడిన గదులను పరిశీలించిన
- ఎంపీడీఓ రతన్‌సింగ్



పెద్దేముల్ బాలికల పాఠశాల గదిని పరిశీలిస్తున్న ఎంపీడీఓ రతన్‌సింగ్





ప్రాథమిక పాఠశాలల్లో మధ్యామ్న భోజన బియ్యంను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 17)**: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశాల మేరకు సోమవారం పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్, ఎంపీడీఓ రతన్‌సింగ్, ఉపాధి పోగ్రాం అధికారి నర్సిములు, వ్యవసాయ అధికారి ప్రవీన్ ప్రీతమ్, మండల సమైఖ్య ఏపీఎం వివయ్యతో పాటు పలువురు మండలంలోని పెద్దేముల్, మంబాపూర్, మన్‌సాన్‌పల్లి, గోపాల్‌పూర్, తింసాన్‌పల్లి, తట్టెపల్లి తో పాటు పాఠశాలలను మండల అధికారులు తనికీలు చేశారు. మధ్యాహ్న భోజన బియ్యంతో పాటు మరుగుదొడ్లు, వంట గదులు, పాఠశాల వదులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందచేయాలని ఆయా పాఠశాలల ప్రదానోపాద్యాయులకు సూచించారు పెద్దేముల్ మండల కేంద్రంలో బాలికల ఉన్నత పాఠశాలల్లో గదులు సక్రమంగా లేవని, చిన్న పాటి వర్షాలు కురిసిన గదులు జల జల కారుతున్నాయని పలు పాఠశాలల ఉపాద్యాయులు అధికారులకు తెలియచేశారు. వెంటనే పాఠశాలల్లో ఉన్న విషయాలను జిల్లా కలెక్టర్‌కు తీసుకెళ్లడం జరుగుతుందని ఎంపీడీఓ రతన్‌సింగ్ తెలియచేశారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందివ్వాలి

## మండల స్పెషల్ అఫీసర్ల ఆదేశం



**మర్పల్లి మేజర్‌న్యూస్ (నవంబర్ 17)**
విద్యార్తులకు విద్యతో పాటు మద్యాహ్నభోజనం నాణ్యమైనదిగా అందివ్వాలనీ మర్పల్లి మండల త్రీమెన్ కమిటి ఆధేశాలు జారి చేసినట్లు ఓ ప్రకటనలో వారు తెలిపారు. మర్పల్లి మండల ప్రత్యేక అధికారులు ఎంఇఓ అంజిలయ్య,స్పెషల్ అఫీసర్, ఎంపిడిఓజయరాంలు కలిసి మర్పల్లి మండలంలోని కొట్‌మర్పల్లి,మర్పల్లి జెంషెట్‌పూర్, గ్రామాలలోని మద్యాహ్న భోజనం,అంగన్‌వాడి సెంటర్లలోని రైస్, తినుబండారాలను వారు పరిశీలించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యతో పాటుమద్యాహ్న భోజనం నాణ్యమైనదిగా అందివ్వాలనీ టీచర్లకు, వర్కర్లకు అదేశించారు జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఆదేశాల మెరకు త్రీ కమిటిగా ఏర్పడి పాఠశాలలోని బియ్యంను వారు పరిశీలించారు. ఒకటికి రెండు సార్లు చూసి బియ్యం వండాలనీ పురుగు,లురాకుండా చూడాలనీ అలాగే కూరగాయలు నాణ్యతగా రుచికరంగా వండాలనీ వారువర్కర్లను ఆదేశించారు.

ఉపాద్యాయులు సమయపాలన పాటించాలనీ ఉపాద్యాయుడు సంఘంలో గౌరవ హేదాలో ఉన్న వారనీ ఇతరులతో చెప్పించుకునే విదంగా ఉండకూడదనీ వారు సూచించారు.స్పెషల్ అఫీసర్ మోహనక్రిష్ణ,ఎంపిడిఓ సిటి.జయరాం, ఎంఇఓ అంజిలయ్యలుపాల్గోన్నారు.



# నేడు తాండూరులో సదర్ ఉత్సవ సమ్మేళనం

- సదర్‌ను జయప్రదం చేద్దాం
- యాదవ సంఘం పిలుపు

**తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 17)**: తాండూరు పట్టణంలో నేడు మంగళవారం నాడు సదర్ ఉత్సవ సమ్మేళనం జరుపనున్నట్లు యాదవ సంఘం ప్రతినిధులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సదర్‌ను రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించడం అభినందనీయం అని వారు పేర్కొన్నారు నేడు సాయంత్రం 5 గంటలకు సింధు డిగ్రీ కళాశాల పక్కన ఉన్న అమ్మవారి గుడి నుండి బస్ స్టేషన్, ఇందిరా చౌక్, గంజ్, గాంధీ చౌక్, భద్రప్ప టెంపుల్, వరకు ఊరేగింపుగా కొనసాగుతుంది అని అన్నారు తాండూరులో మొదటి సరిగా జరుపుకుంటున్న దున్న పోతుల పండుగ ఐన సదర్ కార్యక్రమంకు నియోజకవర్గంలోని యాదవ కుటుంబాలు పెద్ద ఎత్తున తరలి రావాలి అని వారు కోరారు.

# పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 17)**: కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో సోమవారం వరి కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వ మద్దతు ధర కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించాలన్నారు. రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. కొనుగోలు కేంద్రాన్ని రైతుల ప్రయోజనం కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మల్లేశం, గ్రామ కమిటీ అధ్యక్షుడు టి.భీములు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విద్యా సామర్థ్యాలు పరిశీలిన

- దోమ తహశీల్దార్ గోవిందమ్మ



**దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 17)**: దోమ మండల పరిధిలోని బొంపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను మండల విద్యాధికారి ఈ.వెంకట్ సమక్షంలో విద్యార్థుల విద్యా సామర్థ్యాలను దోమ తహశీల్దార్ గోవిందమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా సామర్థ్యాలను, మధ్యాహ్న భోజనం బియ్యం నాణ్యతను,మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను,మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షఫీ,రాములు,సీఆర్పి వేంకటేష్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బాలికల యువ సమ్మేళనం గోడ పత్రిక ఆవిష్కరణ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 17):** ఆడపిల్లలకు ఉన్నత విద్య, ఆరోగ్యం మరియు జెండర్ సమానత్వం పై లైంగిక వేధింపులు, హింసకు వ్యతిరేకంగా హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న రాష్ట్ర బాలికల యువ సమ్మేళనం కార్యక్రమానికి సంబం దించిన గోడ పత్రికను జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, డిఆర్‌డిఓ శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బాలికల విద్య, ఆరోగ్యం మరియు జెండర్ సమానత్వం పై ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమా లు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే స్నేహ కార్యక్రమం ద్వారా గ్రామాలలో కిషోర బాలికల సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బాలికల ఉన్నత విద్య, జెండర్ సామాజిక అసమానతల తొలగించడం కోసం చేస్తున్న కృషి అభినందనీయమని చెప్పారు. బాలికల అభివృద్ధికి మా వం తు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. అమ్మాయిలు ఎలాంటి అడ్డంకులు ఎదురైనా ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. ఈకార్య క్రమంలో తెలంగాణ ఆడపిల్లల సమాన త్వం సమితి జిల్లా అధ్యక్షులు జ్యోతి, గాయత్రి,, ఫౌండేషన్ ప్రతిని ధులు శ్రీనివాస్, ఆశలత, దేవకుమారి, ఉమాదేవి పాల్గొన్నారు.





# 'డైల్ యువర్ ఎస్పీ' కార్యక్రమం ప్రారంభం

- మొదటి రోజే అద్భుతమైన స్పందన
- వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి..

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 17):** వికారాబాద్ జిల్లా ప్రజలకు మరింత చేరువ య్యేందుకు, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించే లక్ష్యంతో, జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి 'డైల్ యువర్ ఎస్పీ' కార్యక్రమాన్ని సోమవారం లాంఛనం గా ప్రారంభించారు. ప్రారంభించిన మొదటి రోజే ఈ కార్యక్రమానికి అద్భుతమైన స్పందన లభించినట్లు తెలిపారు. వివిధ పోలీస్ స్టేషన్ల పరిధి నుండి మొత్తం 26 కాల్స్ వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల్లో మహిళల భద్రతకు సంబంధించిన సమస్యలు, మాడిఫైడ్ సైలెన్సర్లతో కూడిన వాహనాల ద్వారా ఇబ్బందులు, అక్రమ ఇసుక రవాణా, అక్రమ ఎర్రమట్టి రవాణాకు సంబంధించిన ఫిర్యాదులు,



డైల్ యువర్ ఎస్పీ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్పీ నారాయణ రెడ్డి

భార్యాభర్తల మధ్య గొడవలు, వ్యక్తిగత సమస్యలు, పొలాలలోకి అక్రమంగా ప్రవేశించడం, మండల కేంద్రాలలో ట్రాఫిక్ సమస్యలు మొదలగు అంశాలపై ఫిర్యాదులు నమోదు అయ్యాయని తెలిపారు. ప్రజలు తమ ఫిర్యాదులను నమోదు చేయడానికి సుదూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా, ఫోన్ ద్వారానే అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి సోమవారం, ఉదయం 11:00 గంటల నుండి 12:00 గంటల వరకు జిల్లా ఎస్పీ స్వయంగా ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటారు. జిల్లా ఎస్పీని సంప్రదించడానికి 08416 255601 నెంబర్ కు సంప్రదించాలని, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఇట్టి విషయాలపైనా తక్షణమే చర్యలు తీసుకొని, ప్రజలకు మెరుగైన సేవలందించడానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ రాములు నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో దళిత యువకుడి కుల దురహంకార హత్య

- ఎర్ర రాజశేఖర్‌ను హత్య చేసిన హంతకులను శిక్షించాలి

**చేవెళ్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 17):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు ఎర్ర చంద్రశేఖర్ ప్రేమ వివాహం చేసుకున్నాడని అతని సోదరుడు ఎర్ర రాజశేఖర్‌ను కిడ్నాప్ చేసి హత్య చేసి పెట్రోల్ పోసి తగలబెట్టిన అమ్మాయి తండ్రి కావలి వెంకటేష్ పాత్రదారులు, సూత్రదారులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ....

గత నెల రోజుల క్రితం ఎర్ర రాజశేఖర్ భవాని ప్రేమించుకుని చట్టబద్ధంగా మేజర్లు కావడంతో వివాహం చేసుకు న్నారని,దీనిని జీర్ణించుకోలేని అమ్మాయి తండ్రి కావలి వెంకటేష్ మాటుగాసి మాట్లాడుకుం దారా అని పిలిచి నవాబుపేట్ ఏరియాలో విపరీతంగా కొట్టి హత్య చేసి సజీవ



దహనం చేయటం మానవ మృగాలుగా క్రూర హత్యకు పాల్పడ్డారని చెప్పారు. రాష్ట్రంలో కుల దురహంకార హత్యలు 142కు చేరుకున్నాయ న్నారు. ఇటీవల కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కోడలుని మామ హత్య చేయడం, షాద్‌నగర్‌లో అన్నను హత్య చేయడం దారుణమన్నారు. కులాంతర వివాహితులకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని చెప్పారు. ఈ హత్యలో కేవలం వధువు తండ్రి ఒక్కడే కాదని ఈ హత్య వెనుక అనేకమంది ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమ ంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బేగరి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు తెరుపల్లి ప్రవీణ్, జిల్లా కోశాధికారి యంజాల వినోద్, చేవెళ్ల మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కావలి గణేష్, సీనియర్ అంబేద్కర్‌వాదులు బేగరి సత్తయ్య, ఎంజాల యాదయ్య, సున్నపు నర్సింలు, హరిబాబు తదితరులు ఉన్నారు.

# రోడ్డు పనులు పూర్తి చేయాలని మంత్రిని కలసిన తుమ్మలూర్ గ్రామస్తులు

**మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు 17):** తుమ్మలూరు గ్రామంలోని రోడ్డుపనులు మూడు సంవత్సరాలు గడిచినా పూర్తికాలేకపోవడంతో సోమవారం రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కలసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి గారు సంబంధిత అధికారులతో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.తుమ్మలూరు రోడ్డు సమస్యను తెలంగాణ ఆర్ బి కార్పొరేషన్ ఛైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి కూడా యువకులు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఛైర్మన్ గారు స్వయంగా రంగారెడ్డితో మాట్లాడి, "తుమ్మలూరు రోడ్డును పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలి"అని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తుమ్మలూరు గ్రామానికి చెందిన కటికల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో రోడ్ల సమస్యను పరిష్కరించాలి

- వామపక్షాల ఆధ్వర్యంలో రోడ్లు, భవనాల జిల్లా కార్యాలయం ముట్టడి
- జిల్లాలో గుంతల మయమైన రోడ్లన్నీటిని పూడ్చివేసి నాణ్యమైన రోడ్లను నిర్మాణం చేయాలి





ఆర్ అండ్ బి కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న దృశ్యం.

**వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 17):** జిల్లాలో రోడ్ల సమస్యను పరిష్కరించాలి సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ అన్నారు. సోమవారం ఆర్ అండ్ బి కార్యాలయాన్ని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వై మహేందర్, సిపిఐ జిల్లా నాయకులతో కలిసి ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లాలో అతి తీవ్రమైన రోడ్ల సమస్యను వెంటనే పరిష్కరించడంలో పాలకవర్గాలు విఫలమవుతున్నాయని అనునిత్యం రక్తపాతం అవుతున్న వికారాబాద్ జిల్లా రోడ్లను బాగు చేయాలని జిల్లా అనుసంధానం చేస్తూ ఉన్నటువంటి ప్రధాన రహదారులను మరియు గ్రామాలకు, మండల కేంద్రాలకు వెళ్లే రోడ్లను బేషరతుగా మరమ్మలు చేయాలని వికారాబాద్ జిల్లా మీదుగా జాతీయ రహదారిని మరియు జిల్లాలో పెండింగ్లో ఉన్న వివిధ బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రోడ్ల విషయంలో స్థానిక ఎంపీ మరియు మంత్రులు ఎమ్మెల్యేలు కాలయాపన చేస్తూ ప్రజలను మభ్య మా అబ్బాయి పెట్టడం కాదు తక్షణ పరిష్కారం వెతకాలన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గం డెవలప్మెంట్ కోసం వేసినటువంటి కడ(కొడంగల్ రూరల్ డెవలప్మెంట్ అథారిటీ) ని జిల్లా మొత్తానికి విస్తరించేలా (వికారాబాద్ జిల్లా రూరల్, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) నీ ఏర్పాటు చేసి దానికోసం ప్రత్యేకమైన నిధులు కేటాయించి జిల్లా మొత్తాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి కేవలం కొడంగల్ కోసం కాకుండా జిల్లా మొత్తం అభివృద్ధి కోసం దృష్టి పెట్టాలని అన్నారు. జిల్లాల అవసరమైనటువంటి రోడ్లన్నింటినీ గుర్తించి వెంటనే నిధులు మంజూరు చేయించి యుద్ధ ప్రాతిపానకన పనులు పూర్తి చేసేలా అధికారులను ఆదేశించాలి. జిల్లాలో చాలావరకు గ్రామాలలో, మున్సిపాలి టీలలో సిసి రోడ్లు అవసరం లేకపోయిన మంచిగా ఉన్న రోడ్లను తవ్వి మరి కొత్త రోడ్లన్నీ ఏర్పాటు చేస్తున్నారు అవసరమైనటువంటి ప్రధాన రహదారు లను బాగు చేయడం లేదు. జిల్లాకు ముఖ్యమైన ప్రధాన రోడ్లను మొదటి ప్రాధాన్యతగా గుర్తించి వాటిని వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలోనాయకులు వై గీత, బి మల్లేష్, సతీష్, అక్బర్, సుదర్శన్, లాలయ్య, నర్సింలు పాల్గొన్నారు.

## పాలశీతలీకరణ కేంద్రమును ప్రారంభించిన అమిత్ రెడ్డి

**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (నవంబర్, 17):** ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్ సి నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన పదివేల లీటర్ల సామర్థ్యం కలిగిన పాల శీతలీకరణ కేంద్ర మును విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఎటువంటి కల్తీ లేని విజయ ఉత్పత్తులను వినియోగించు కుని తెలంగాణ పాడి రైతులు ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని అమిత్ కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు మల్లారెడ్డి, సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో
# యాలాల ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రభంజనం



● జాతీయ స్థాయి పోటీలకు ఇద్దరి ఎంపిక ● అభినందించిన హెచ్ఎం, ఉపాధ్యాయులు

**యాలాల మేజర్ న్యూస్ :(నవంబర్ 17)** రాష్ట్ర స్థాయిలో జరిగిన డిస్కస్ త్రో,అథ్లెటిక్స్ పోటీలలో యాలాల మండలం పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాణించి భళా అనిపించారు. త్వరలో జరిగే జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలలో చదువుతున్న వి. శివకుమార్,డి. సాయికిరణ్‌లు ఈనెల 15,16వ తేదిలలో హైదరాబాద్‌లోని జింఖానా గ్రౌండ్‌లో జరిగిన క్రీడాపోటీలలో పాల్గొన్నారు. అండర్ 14 బాలురు డిస్కస్ త్రో పోటీలో శివకుమార్ 38.75 మీటర్ల దూరంలో వేసి ప్రథమ స్థానంలో నిలిచాడు. అదేవిధంగా సాయికిరణ్ 3 వేల మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానంలో నిలిచాడు. దీంతో వారు జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాజుల సిద్రామేశ్వర్ ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థులు శివకుమార్. సాయికిరణ్ లతో పాటు పీడీ రాజశేఖర్ లను సన్మానించారు. అనంతరం హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుంచి విద్యార్థులు క్రీడా పోటీలలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

జాతీయ స్థాయి పోటీలలో కూడా రాణించి పాఠశాలకు, గ్రామానికి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, రవీంద్రనాథ్, అర్చన, భ్రమరాంబ, అరుణ,విద్యార్థుల తండ్రులు వెంకటయ్య, గోర్యానాయక్,విద్యార్థులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలను
## రైతులు సద్వినియోగం చేసుకోవాలి...



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 17)
వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని సాల్విడ్‌లో ఏపిఎం శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం రైతాంగ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. రైతులకు ఇచ్చిన మాటను అనుసరించి రైతు పండించిన ప్రతి గింజను కొంటమన్నారు. రైతులు ఎవరు కూడా దళారులను నమ్మి మోసపోవద్దన్నరు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ కొండయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన
## భోజనం అందించాలి : ఏపిఎం శ్రీనివాస్ రెడ్డి

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 17):**







విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఏపీఎం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోని సాల్విడ్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని గురించి అడిగి తెలుసు కున్నారు. అనంతరం విద్యా ర్థులకు వడ్డిస్తున్న భోజన సామాగ్రి నాణ్యతను పరిశీలించారు. విద్యార్థుల యొక్క ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని స్వచ్ఛమైన ఆహారాన్ని ఎప్పటికప్పుడు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కుమార్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, దస్తయ్య, స్కావేంజర్ బాలయ్య, లక్ష్మి, సత్యమ్మ, విద్యార్థులున్నారు.

## కన్నుల పండువగా శ్రీ పాంబండ
## రామలింగేశ్వర స్వామికి లక్ష బిల్వార్చన



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 17):**
కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామ శివారులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏకశిలా పర్వతంపై శ్రీరాముడు స్వయంగా ప్రతిష్టించిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా నిర్వహించిన లక్ష బిల్వార్చన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో రామలింగేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో బాల నర్సయ్య, ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి దగ్గరుండి లక్ష బిల్వార్చన కార్యక్రమంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు దశరథం, పాండుశర్మ, రామలింగ పండరి భజన మండలి బృందం, ఆలయ సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ

● బస్సు ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం
● కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాన్సింగ్



**ధారూర్,మేజర్ న్యూస్ (నవంబర్ 17):** ప్రజలకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మండల పార్టీ అధ్యక్షుడు మాన్సింగ్ ఉన్నాడు. ఇటీవల మిర్జగూడ సమీపంలో బస్సు,టిప్పర్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ధారూర్ మండలానికి చెందిన ముగ్గురికి సోమవారం తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తన సొంతంగా ఆర్థిక సహాయం మండల కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేసిన ఆర్థిక సహాయాన్ని బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కేరేల్లి గ్రామానికి చెందిన అంపల్లి జయసుధ కు 50000 రూపాయలు అదేవిధంగా గాయపడిన ధారూర్ మండల కేంద్రానికి చెందిన రెబ్బన్ బోయిని నందిని గారికి 25000 వేల రూపాయలు, కొండాపూర్ కుర్దు గ్రామానికి చెందిన అల్లాడ యశ్వంత్ రెడ్డికి 25000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి,బుజ్జయ్య గౌడ్,బాలకృష్ణ, మండల నాయకులు,యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కుల్కచర్ల బాలుర పాఠశాలలో
## ఆకస్మిక తనిఖీ చేసిన డీఈవో




**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 17):**
కుల్కచర్ల మండల కేంద్రంలోని బాలుర పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి సోమవారం అకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల సామర్థ్యాలను వెలికి తీసేందుకు టీచర్లు కృషి చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థిలో ఏదో ఒక టాలెంట్ ఉంటుందని, అయితే దాన్ని బయటకి తీసినప్పుడే వాళ్లు గొప్పవాళ్లు అవుతారని స్పష్టం చేశారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని, అప్పుడే వాళ్లకు చదువుపై ఆసక్తి పెరుగుతుందని చెప్పారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాళ్ల సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. పదో తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వారికి ప్రణాళికబద్ధంగా తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదో తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని, విద్యార్థులు ఇప్పటి నుంచే పరీక్షలకు సన్నద్ధం కావాలని చెప్పారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

# కేసులు-దాడులు కాదు గ్రామీణ ఆరోగ్య వ్యవస్థను గుర్తించండి

**కరోనాకాలం నుంచి ఇప్పటివరకు గ్రామీణ ప్రజల బాటలో నడుస్తున్న ఆర్.ఎం.పి లు-పి.ఎం.పీ లు.**

**వందల కుటుంబాలను రోడ్డుమీదకు ఈడ్చుతున్న అధికారుల దాడులు**

**తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఉక్కుల అశోక్**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : తెలంగాణ ఆరోగ్య వ్యవస్థ ప్రస్తుతం ఒక విచిత్రమైన పరిస్థిలో ఉందని,ఒక వైపు ు ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్లక్ష్య వైద్యం, మందుల కొరత, సిబ్బంది కొరతతో కొట్టుమిట్టాడుతుండగా %ొ% మరో వైపు ు గ్రామీణ ప్రాంతాల్లో దశాబ్దాలుగా ప్రజలకు దగ్గరగా ఉండి ప్రాథమిక చికిత్స అందిస్తున్న ఆర్ఎంపి%-%పిఎంపీలపై అకస్మాత్తుగా కేసులు, దాడులు జరుగుతుండటం ప్రజల్లో ఆగ్రహం కలిగిస్తోందనీ. ఏదో ఒక సంఘటనను చూపించి, మొత్తం వ్యవస్థను నిందించడం న్యాయమా అని తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఉక్కుల అశోక్ మండిపడ్డారు. ధన్వంతరి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ధన్వంతరి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఉక్కుల అశోక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్ఎంపి పి.ఎం.పి ల వ్యవస్థను రూపుమాపాలని లక్ష్యంతో సాగుతున్న దాడులు వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల 17 మంది పిల్లలకు ఇంజక్షన్ వికటించిన ఘటన%ొ% ప్రభుత్వం ఆసుపత్రుల్లో 'వాస్తవ చిత్రం కాదా అని,నాగార్జునసాగర్ ప్రభుత్వాసుపత్రిలో ఇటీవల జరిగిన ఘటన రాష్ట్రాన్ని కుదిపేసిందనీ. జ్వరంతో వచ్చిన చిన్నారులకు సిస్టమాటిక్ చెకప్ లేకుండానే ఇచ్చిన ఇంజెక్షన్లు అరగంటకే తీవ్ర ప్రతికూల ప్రభావం చూపాయి.వాంతులు%ొ% విరోచనాలు%ొ% అధిక జ్వరం%ొ% కొందరికి ఆక్సిజన్ స్థాయిలు పడిపోవడం%ొ% కండరాలు బిగుసుకుపోవడయిలా ఒకేసారి 17 మంది చిన్నారులు ప్రాణాపాయానికి చేరుకున్నారనీ, రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలో రొటీన్ చెకప్'7 నెలల గర్భిణి పంతంగి మానసను ' పేరుతో ఆరోగ్య కేంద్రం తీసుకెళ్లిన కుటుంబ సభ్యులకు ఎదురైన పరిస్థితి అర్హత ఉన్న వైద్యుల వల్లే కదా జరిగిందని ప్రజలు తిరగ బడ్డారనీ గుర్తుచేశారు. కరోనాకాలంలో ప్రభుత్వ యంత్రాంగం మూగబోయినప్పుడు%ొ% గ్రామీణ వైద్యులే ప్రజలతో ఉన్నారనీ,2020%-%2022 కరోనా మహమ్మారి కాలాన్ని మర్చిపోవడం ప్రజలకు అసాధ్యమని,ఆ రోజుల్లోస ప్రభుత్వ ఆసుపత్రులు నిండిపోయాయి,డాక్టర్లు చాలావరకు అందుబాటులో ఉండలేదు.ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఫీజులు ఆకాశమంత ఎత్తుకెళ్లాయి.పల్లెల్లోకి ప్రభుత్వ ఆరోగ్య సిబ్బంది చేరే అవకాశం చాలా తక్కువ,ఆ సమయంలో ఆర్.ఎం.పి, పి.ఎం.పి లే పల్లెలలో ప్రజల బాటలో నడిచారు.కరోనా కాలంలో ఆర్ఎంపి%-%పిఎంపీలు చేసిన సేవలు గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి జ్వరం ఉన్న వారిని గుర్తించారు.ఔషధాలు అందించారు.ఆక్సిజన్ లెవల్స్ చెక్ చేశారు.వెంటిలేషన్ అవసరమైన వారిని సమయానికి పంపించారు.రాత్రి, పగలు%ొ% ఏ సమయమైనా అందుబాటులో నిలిచారు.ప్రజలు భయంతో వణికిన సమయంలో మానసిక ధైర్యం ఇచ్చారు.గర్భిణులు, వృద్ధులకు అవసరమైన సపోర్ట్ అందించారు.అది వైద్యం మాత్రమే కాదు%ొ %అది సేవ%ొ% అది మనిషితనం%ొ% అది బాధ్యత.ఇప్పుడు ఆ సేవలను మర్చిపోయి ు కేసులు పెట్టడం న్యాయమా? ఇటీవలి జరిగిన కొన్ని సంఘటనలను కారణంగా చూపిస్తూ%ొ%ఒకేసారి ఆర్ఎంపి%-%పిఎంపీలపై దాడులు, కేసులు, దౌర్జన్య చర్యలు కొనసాగించడంపై గ్రామీణ ప్రజలే అసహనం వ్యక్తం చేస్తున్నారు."డాక్టర్ అందుబాటులో లేకపోతే మా పిల్లలకు ప్రాథమిక చికిత్స ఎవరిని అడగాలి?""గ్రామంలో ఒక రాత్రి అత్యవసరం వస్తే ఎవరిని పిలవాలి?""వైద్యం అందించే వారు లేని సమయంలో%ొ% ఇళ్లకే వచ్చి సేవ చేసిన వారిని ఇప్పుడు నేరస్తులుగా ఎందుకు చూపిస్తున్నారు? అని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామీణ ఆరోగ్య వ్యవస్థకు ఆర్ ఎం పి పి, ఎం పి లు వెన్నెముక గా ఉన్నారని అన్నారు.ఒక పల్లెలో 300%-%400 కుటుంబాలు ఉంటే%ొ% అక్కడ ప్రభుత్వ వైద్యుడు నెలలో 3%-%4సార్లు మాత్రమే కనిపించే పరిస్థితి.ఎప్పుడైనా అందుబాటులో ఫోన్ చేస్తే వెంటనే వచ్చే వారు.ప్రాథమిక చికిత్సలో అనుభవం ఉన్న వారు.ప్రజల ఆరోగ్య పరిస్థితులను బాగా తెలిసిన వారు.ఈ స్థాయిలో గ్రామానికి దగ్గరగా ఉన్న వైద్య సేవ ఎవరు అందిస్తున్నారనీ ప్రశ్నించారు.గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ 60% భారం ఆర్ఎంపి%-%పిఎంపీలే మోస్తున్నారనీ వారిపై దాడులు వందల కుటుంబాలను రోడ్డుపైకి ఈడుస్తున్నాయనీ ,వారి పిల్లల చదువులు, లోన్లు, జీవనాధారం పూర్తిగా ప్రమాదంలో పడుతుందనీ ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి తక్షణమే శిక్షణా కార్యక్రమాలు ప్రారంభించి ు వారిని ఆరోగ్య వ్యవస్థలో భాగం చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి నవీన్ కుమార్, ధన్వంతరి సంఘం అధ్యక్షుడు వంగూరి విష్ణు, గోవర్ధన్, నాగభూషణం, ధన్వంతరి సంఘం నాయకులు , సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడండి

**బీజేపీ మేడ్చల్ అర్బన్‌జిల్లా సెక్రటరీ పులిగోళ్ల శ్రీనివాస్ యాదవ్**




అల్లాపూర్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ భూములను కాపాడాలని, అలాగే అల్లాపూర్ డివిజన్‌లో సర్వేనంబర్ 908లో గల హిందు స్మశాన వాటిక పరిరక్షణ ప్రహరీ నిర్మాణం పూర్తి చేయాలని, అన్య మతాల ఆక్రమణలు తొలగించాలని జోనల్ కమిషనర్, కూకట్‌పల్లి, డిప్యూటీ తహసిల్దార్ కూకట్‌పల్లి, ఏసిపి డిమాలిషన్ మూసాపేట్ అధికారులకు బీజేపీ మేడ్చల్ అర్బన్‌జిల్లా సెక్రటరీ పులిగోళ్ల శ్రీనివాస్ యాదవ్, డివిజన్ సభ్యులు వినతిపత్రం అందజేయడం జరిగింది. దీనికి స్పందించిన అధికారులు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నవీన్‌యాదవ్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు

**ఏఐసిసి కో-ఆర్డినేటర్ డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి**



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలు యూసఫ్‌గూడలోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏఐసిసి జాతీయ కో-ఆర్డి నేటర్ డాక్టర్ పి.వి. రవిశేఖ ర్‌రెడ్డి నూతనంగా ఎమ్మెల్యే అయిన నవీన్ యాదవ్‌ను ఘనంగా సన్మానించి చిన్ని కృష్ణుడి 5డి ఫోటోను బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఫోటోను చూసిన నవీన్ యాదవ్ ము చ్చట పడ్డారు. ఆ ఫోటో చూపరులను పలువురిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు బంటి యాదవ్, నాగరాజు, భరత్ కుమార్, సాయి యాదవ్, కృష్ణ యాదవ్, మురళి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐ బొమ్మ /బప్పం పైరసీ ఈకో సిస్టమ్ అధినేత ఇమ్మంది రవి అరెస్టు

**నగర పోలీస్ కమిషనర్ వి.సి.సజ్జనార్**

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టాలీవుడ్-బాలీవుడ్ చిత్ర పరిశ్రమకు చుక్కలు చూపించి, ఏకంగా తనను ఏవరు అరెస్టు చేయలేరంటూ పోలీసులకే సవాల్ విసిరిన ఐ బొమ్మ ,బప్పం వెబ్‌సైట్‌ల అధినేత సినీమా పైరసీ మాస్టర్ మైండ్ ఘరానా నిందితుడు ఇమ్మంది రవిని ఏట్టకేలకు హైదరాబాద్ నగర సైబర్ క్రైమ్ పోలీసులు సోమవారం కూకట్‌పల్లిలో అరెస్టు చేసి,అతనవద్దనుంచి మూడు కోట్లను స్వాధీనం చేసుకుని,అతనివద్దనుంచి 3 మొబైల్ ఫోన్లను ,ల్యాబ్‌టాప్,హెచ్.డి.డిస్క్,35 బ్యాంకు ఖాతాల పాస్ బుక్కులు,పాస్ పోర్టులనుకూడా స్వాధీనం చేసుకున్నట్లు నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ పేర్కొన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రత్యేకంగా రాష్ట్ర ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్‌రాజు,ప్రముఖ సినీ అగ్ర నటుడు చిరంజీవి,సినీ నటుడు నాగార్జున,సురేష్‌బాబు,దర్శకులు రాజమౌళి, నిర్మాత రామారావు, అడిషనల్ సి.పి. శ్రీనివాస్,సైబర్ క్రైమ్ డి.సి.పి. దారా కవిత,ఏ.సి.పి. శివమారుతి,జైపాల్,ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌రావుఅడిషనల్ నరేష్,సైబర్ క్రైమ్ సిబ్బందితోకల్సి ప్రెస్‌మీట్‌లో ఐ బొమ్మ అధినేత ఇమ్మంది రవికి సంబంధించిన పూర్తి వివరాలను విలేకరులకు వెల్లడించారు. పైరసీవల్ల సినీ చిత్రపరిశ్రమకు తీవ్ర నష్టం వాటిల్లింది,ఇక్కడేకాదు దేశ,ప్రపంచ వ్యాప్తంగా పైరసీ మహమ్మారిని అడ్డుకునేందుకే నగర పోలీసులు నడుంబిగించిందన్నారు. ఇతనిమీద హైదరాబాద్,సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో మరో నాలుగు కేసులు నమోదు అయినట్లు ఆయన చెప్పారు. అన్ని కేసులన్ని ఐ.టి. యాక్టు,కాపీరైట్ యాక్టుకింద కేసులు నమోదు అయినట్లు,అంతకుముందుకూడా ముద్దెళ్ళ శివరాజు,సుసర్ల ప్రశాంత్‌లను అరెస్టుచేసి,వారివద్దనుంచి కొంతమేరకు సమచారాన్ని సేకరించడం జరిగిందన్నారు. పైరసీ ఓవైపు చిత్ర సినీ రంగాన్ని తీవ్ర నష్టానికి గురిచేస్తుండగా,మరోవైపు పబ్లిక్‌కుబెట్టింగ్‌యాప్స్‌ను ప్రవేశపెట్టడంతో బెట్టింగ్‌వల్ల ఎంతో మంది చనిపోవడం,తీవ్రంగా నష్టాలకు గురికావడంవంటి సంఘటనలు చోటుచేసుకున్నట్లు ఆయన తెలిపారు. అత ని ఓ వెబ్‌సైట్‌ను బ్లాక్ చేస్తే,,వెంటనే మరో వెబ్‌సైట్‌ను సృష్టిస్తుండేవాడని,సుమారు 65 మిరర్ వెబ్‌సైట్‌ను నడిపించేవాడని,సుమారు ఇతని హార్డ్ డిస్క్‌లో 21వేల సినీమాలు అతని హార్డ్ డిస్క్‌లో తాము స్వాధీనం చేసుకున్న హార్డ్ డిస్క్‌లో కనుగొనడం జరిగిందన్నారు. పాత సినీమాలు 1972లో నిర్మించిన సినీమాలనుంచి నేటి చిత్రాలుసైతం ఇతని వద్దనుంచి స్వాధీనం చేసుకున్న హార్డ్ డిస్క్‌లో లభించినట్లు ఆయన పేర్కొన్నారు. బాలీవుడ్,తాలీవుడ్‌కు సంబంధించిన సినీ మూవీ పైరసీద్వారా ఏకంగా 20కోట్లవరకు సంపాదించినట్లు,వాటిలో మూడు కోట్లమేరకు తాము స్వాధీనం చేసుకోవడం జరిగిందని,అది ఇంకా అతని ఫైనాన్స్ వివరాలు,మనీ లాండరింగ్,ఏం చేశాడు,ఏక్కడ కట్టాడో పూర్తి వివరాలను సేకరిస్తున్నట్లు,ఈ కేసుకు అంతర్జాతీయ స్థాయిలో లింకు ఉందని,అక్కడినుంచి తగిన సమాచారాన్ని సేకరించివల్సి ఉండడంతో, సి.బి.ఐ.,ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులనుకూడ అప్రమత్తం చే యవల్సి ఉందని,తాము సేకరించిన సమాచారాన్ని వారికి అందజేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటివరకు రవివద్ద 50లక్షల సబ్‌క్రైబర్స్ డాటా ఉందని,డాటా ఎంతో పవర్‌ఫుల్‌అని, ఈ ఆధునీక యుగంలో డాటా ఎంతో పవర్ ఫుల్‌లాంటిదని,ఈ డాటా అంతా ఓ డార్క్ రూమ్‌లో ఉంటుందని,ఈ డాటాను సైబర్ నేరగాళ్లుకూడా వాడుకునేందుకు వీలుకలుగుతుందని, ఈ డాటాను ఇతర కార్యకలాపాలకు వాడుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఈ మధ్య రిలీజ్ అయిన ఓ జీ ,కాంతార చాప్టర్-1,దూర్,మిరైల్ వంటి మూవీలనుకూడ ఉదయం రిలీజ్ అయితే, సాయంత్రంకల్లా ఐ బొమ్మ ,బప్పం రెబ్‌సైట్‌లో దర్శనం ఇస్తుందన్నారు. విశాఖపట్నంకు చెందిన నిందితుడు రవి బి.కామ్‌వరకు చదివి,ఇతర కోర్సులను చదివాడు. ఇతనిది క్రిమినల్ మైండ్ కావడంతో పైరసీలపై దృష్టిని కేంద్రీకరించడం ప్రారంభించాడని, ఇతను మహరాష్ట్రలో ప్రహ్లాద్‌కుమార్ వెల్లెల్ల పేరుతో పాన్ కార్డు,డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్నాడని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకూడా ఇదే పేరుతో డ్రైవింగ్ లైసెన్స్‌ను,పాన్ కార్డును పొందినట్లు, ఏప్పుడైతే నగర పోలీసులు ఇతనిమీద ప్రత్యేక నిఘాను ముమ్మరం



చేసిందో,సినీ పరిశ్రమ అప్రమత్తం అయిందోఅప్పటినుంచి దేశం విడిచి,అతను ఇండియన్ సిటిజన్‌ను వదిలిపెట్టి,సెయింట్ కిట్స్ నేవీస్ కంట్రీ సిటిజన్ షిప్‌ను తీసుకున్నాడని, ఇతను ప్రాన్స్‌లో ఉంటూ ,నెదర్లాండ్,స్విట్జర్లాండ్,దుబాయ్,థాయిలాండ్,యు.ఎస్.ఐ.,ల్లో తిరుగుతూ వెబ్‌సైట్ డెవలప్‌చేసి,డిజైనింగ్,పోస్టింగ్‌వంటి విద్యను నేర్చుకుని,ఐ బొమ్మ,బప్పం టి.వి.ని ప్రమోట్‌చేసి,2019నుంచి ఐ బొమ్మ వెబ్‌సైట్‌ను ప్రారంభించి, అమెరికా,స్విట్జర్లాండ్,నెదర్లాండ్‌లలో సర్వర్‌లను పెట్టడం జరిగిందన్నారు. 110 డోమన్‌లను కొనుగోలుచేసి,ఒక డోమన్‌ను ధ్వంసంచేస్తే,మరో డోమన్‌ను సృష్టిస్తూ,ప్రతి దాన్ని ఓ స్కీమ్‌గా మార్చివేసి,పైరసీ రాకెట్‌ను చేయడం జరుగుతుందన్నారు. ఓ.టి.టి.సినీమాలనుకూడా మంచిచేసి,కొత్త టెక్నాలజీతో కొత్త మూవీలనుకూడా పైరసీ చేస్తుండేవాడని,ఇదేగాకుండా ఆన్‌లైన్ బెట్టింగ్ నడి పించడం జరిగిందని, 2020లో ప్రపంచ వ్యాప్తంగా కరోనా వ్యాపించడంతో ,దీన్ని రవి ఆసరా చేసుకుని,అన్నింటిని ఒకే వేదికమీదకు తీసుకువచ్చేందుకు గేమింగ్,బెట్టింగ్ యాప్‌లనుకూడ ప్రమోట్ చేసి,దానిద్వారాకూడ బాగా డబ్బులను సంపాదించినట్లు తమ విచారణలో తేలిందని,దీనిమీద పూర్తి ధర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బెట్టింగ్ యాప్‌వల్ల ఎంతో మంది బలిఅయ్యారని,అప్పులపాలయ్యారని, నిందితుడు దమ్ముంటే పోలీసులు అరెస్టు చేయాలంటూ పోలీసులకే సవాల్ విసిరారని,తమ పోలీసులు నిందితుడి సవాల్‌ను ఓ ఛాలెంజ్‌గా తీసుకుని,నిందితుడిమీద పూర్తి దృష్టిని కేంద్రీకరించామని,ఈ రాకెట్‌లోనున్న వన్ వింగ్ అండ్ వన్ ఏక్స్‌పెక్ట్ బెట్టింగ్‌లో బాగా ప్రచారంలోకి వచ్చిందని,అమాయక ప్రజలను ఏ.పి.కె.ఫైల్స్‌ను డౌన్‌లౌడ్ చేసుకోవాలని తెలపడంతో, దీనివల్ల ఎంతో మంది తీవ్ర నష్టానికి గురిఅయ్యారని,వారి పర్సనల్ డాటానుకూడ షేర్ చేయడం జరిగిందని,దీనివల్ల డిజిటల్ అరెస్టు,ఓ.టి.పి.ప్రాడ్,సైబర్ ఫ్రాడ్ తదితర మోసాలకు గురిఅయ్యారని ఆయన చెప్పారు. తమ పోలీసులు ఘరానా పైరసీ మాస్టర్ మైండ్ నిందితుడిని అరెస్టుచేసినట్లు,క్రతనిపేరుమీద 35 బ్యాంకుల్లో ఖాతాలు ఉన్నట్లు ఆయన చెప్పారు. ప్రజలుకూడ గుర్తు తెలియని వెబ్‌సైట్‌లను ఏమాత్రం టచ్ చేయవద్దని, ఏవరైనా సైబర్ మోసానికి గురిఅయితే,వెంటనే 1930 నెంబర్‌కు కాల్ చేయాలని,ప్రజలు సైబర్ మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆయన చెప్పారు. మాస్టర్ మైండ్‌ను అరెస్టు చేయడంలో ఎంతో కీలక పాత్రను పోషించిన అదనపు సి.పి. శ్రీనివాస్,సైబర్ క్రైమ్ డి.సి.పి. దారా కవిత,ఏ.సి.పి. శివమూర్తి,ఏ.సి.పి. జైపాల్ ,ఇన్‌స్పెక్టర్ మధుసూదన్,ఎస్.నరేష్,ఎస్. ఐ.మహిపాల్,సురేష్, వినయ్‌కుమార్,మన్మోహన్‌గౌడ్, ,హెడ్ కానిస్టేబుల్ వి.మహేశ్వర్‌రె డ్డిలు ఎంతో కీలక పాత్రను పోషించారని,హైదరాబాద్ పోలీసులకు ఏవరు సమాచారం ఇవ్వలేదని, హైదరాబాద్ పోలీసులకు దశాబ్దాలుగా సైబర్ క్రైమ్‌లను అడ్డుకోవడంతో ఎంతో పట్టుఉందన్ని ఉందని,ప్రజలెవ్వరు పైరెట్ మూవీలను చూడరాదని,దానివల్ల మీకే చాలా నష్టం వాటిల్లుతుందని, పైరసీమీద ఉగ్ర పోరాటం చేస్తున్నట్లు, ఏవరైనా సైబర్ మోసాలకు గురిఅయితే,వెంటనే 1930 నెంబర్‌కు కాల్ చేయాలని నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ కోరారు. సైబర్ మోసాలపై రాష్ట్ర డి.జి.పి. బి.శివధర్‌రెడ్డికూడ కఠినంగా వ్యవహారిస్తున్నారని, పైరసీమీద ఉక్కుపాదం మోపుతున్నట్లు,ప్రజలుకూడా వీటిబారిన పడవద్దని,వీటిని ఏమాత్రం చూడవద్దని మంచి సమాజాన్ని నిర్మించేందుకు ప్రజలందరు ముందుకు రావాలని నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ కోరారు. తమకు ఎంతో సహకారం అందించిన చిత్ర పరిశ్రమ సినీ నటులకు,నిర్మాతలకు,దర్శకులకు ప్రత్యేకంగా కృలజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు.

# రిటైల్ మెడికల్ షాపులలో "నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు" : డా. బి. లక్ష్మీ నారాయణ

● మేడ్చల్ జోన్‌లో మెడికల్ షాపులపై ప్రత్యేక దాడులు
● షెడ్యూల్-హెచ్1, జీఎస్టీ నిబంధనల ఉల్లంఘనలు బట్టబయలు - షోకాజ్ నోటీసులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(నవంబర్,17):**
రిటైల్ మెడికల్ షాపుల్లో నిబంధనల పట్ల అలక్ష్యం అస్సలు సహించబోమని, ఎవరైనా ఎక్కడైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని మేడ్చల్ జోన్ అసిస్టెంట్ డైరెక్టర్ డా. బి. లక్ష్మీ నారాయణ స్పష్టం చేశారు. డ్రగ్స్ నియంత్రణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో పలు లోపాలు వెలుగులోకి రావడంతో ఆయన ఈ హెచ్చరిక జారీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మేడ్చల్ జిల్లాలో ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే క్షమించేది లేదు. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం, జీఎస్టీ విధానాలు, షెడ్యూల్-హెచ్1 మార్గదర్శకాలు తప్పనిసరిగా అమలు కావాలి. ప్రజల ఆరోగ్య భద్రత విషయంలో రాజీ ఉండదు" అని హెచ్చరించారు.

ఈ ప్రత్యేక తనిఖీల్లో భాగంగా షెడ్యూల్-హెచ్1 కింద ఉండే ఔషధాల విక్రయం కేవలం రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్ ఇచ్చిన చెల్లుబాటు అయ్యే చిట్టీ ఆధారంగానే జరుగుతున్నదా అనే అంశాన్ని అధికారులు పరిశీలించారు. షెడ్యూల్-హెచ్1 ఔషధాలు దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉన్నందున ప్రభుత్వం ఇవి విక్రయించే విధానంపై కఠిన నియంత్రణలు విధించింది. ప్రత్యేక రిజిస్టర్లు కొనసాగించడం, రోగి వివరాలు, వైద్యుడి చిట్టీ నంబరు నమోదుచేయడం తప్పనిసరి. అలాగే, ప్రిస్క్రిప్షన్ ఆధారిత ఔషధాలు నమోదిత ఫార్మసిస్ట్ ప్రత్యక్ష పర్యవేక్షణలోనే అందిస్తున్నారా, షెడ్యూల్-హెచ్1 రిజిస్టర్లు సక్రమంగా నిర్వహిస్తున్నారా అనే అంశాలను కూడా అధికారులు ఖచ్చితంగా తనిఖీ చేశారు.



కొన్ని షాపుల్లో రికార్డులు అసంపూర్ణంగా ఉండటం, చిట్టీల వివరాలు సరిగా నమోదు చేయకపోవడం వంటి లోపాలు బయటపడ్డాయి.

తాజాగా అమల్లోకి వచ్చిన సవరించిన జీఎస్టీ స్లాబ్ రేట్ల ప్రకారం ఔషధాల విక్రయాలు జరుగుతున్నాయా అనే విషయంపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. బిల్లులు సక్రమంగా జారీ చేయకపోవడం, పాత జీఎస్టీ రేట్లను అమలు చేయడం వంటి తప్పిదాలు కొన్ని షాపుల్లో నమోదయ్యాయి. ఈ తనిఖీల్లో గుర్తించిన ఉల్లంఘనలపై సంబంధిత మెడికల్ షాపులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. సమాధానాలు తృప్తికరంగా లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజలకు చేరే ఔషధాల నాణ్యత, భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, ప్రతి రిటైల్ మెడికల్ షాప్ చట్టాలు, నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిందేనని డా. లక్ష్మీ నారాయణ పునరుద్ఘాటించారు.

# మెడిసిటీ-ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ భాగస్వామ్యం

● కంటి చికిత్సలో ప్రపంచ స్థాయి సేవలు లక్ష్యం ● పద్మశ్రీ గుల్లపల్లి నాగేశ్వరరావు, డాక్టర్ నర్సింగరావు

మేడ్చల్, మేజర్ న్యూస్, (నవంబర్, 17):
మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎం.ఐ.ఎం.ఎస్), ఘనపూర్‌లోని ఆప్తమాలజీ (కంటి) విభాగాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లేందుకు యల్‌వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్, హైదరాబాదు ముందుకు వచ్చింది. శిక్షణ, పరిశోధన, సాంకేతిక సహకారంలో ఇరు సంస్థలు కలిసి పనిచేయనున్నాయి. కంటి సమాచారం ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ (సి.పీ.డి) కార్యక్రమంలో భాగంగా "కంటి పరిస్థితులపై సమగ్ర అవలోకనం" అంశంపై ప్రత్యేక చర్చ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేశ-విదేశాల నుండి ప్రముఖ కంటి నిపుణులు హాజరయ్యారు.



ఈ సమావేశంలో పద్మశ్రీ డాక్టర్ గుల్లపల్లి నాగేశ్వరరావు, వ్యవస్థాపకులు అండ్ ఛైర్మన్ - యల్‌వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్‌బీ అమెరికా విశ్వవిద్యాలయంలో డీన్‌గా పనిచేసిన తొలి భారతీయుడు, ప్రపంచ ప్రసిద్ధ కంటి నిపుణుడు డాక్టర్ నర్సింగ రావుబీ యల్‌వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ పద్మజా కుమార్ రాణిబీ అలాగే షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ మధు కె. మోహన్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ మధు కె. మోహన్ మాట్లాడుతూ,..
"మెడిసిటీ-ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ భాగస్వామ్యం ఆప్తమాలజీ విభాగ అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుంది. విద్యార్థులు, రోగులకు ఇది నేరుగా ప్రయోజనం అందిస్తుంది" అని తెలిపారు. తదుపరి పద్మశ్రీ డాక్టర్. గుల్లపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ,.."మెడిసిటీతో కలిసి పనిచేయడం మా సంస్థకు ఆనందం. అత్యాధునిక సాంకేతిక నైపుణ్యం, పరిశోధన, శిక్షణలు, మెడిసిటీలో మరింత బలపడతాయి. కంటి చికిత్సా సేవలను అత్యున్నత ప్రమాణాలకు తీసుకెళ్తాము" అని పేర్కొన్నారు. వైద్య విద్యార్థులకు సూచిస్తూ"మంచి లక్ష్యాలు పెట్టుకుని పట్టుదలతో ముందుకు సాగాలి. అప్పుడు మాత్రమే ఉన్నత స్థానాలను చేరుకోగలరు" అని ప్రేరణనిచ్చారు. ఈ భాగస్వామ్యంతో మెడిసిటీ-ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ కలిసి కంటి వైద్య సేవల్లో కొత్త దశను ప్రారంభించనున్నట్లు నిపుణులు తెలిపారు.

# ఇందిరమ్మ కళలను నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

● మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ : బొమ్మలపల్లి నర్సిములు యాదవ్

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్17):**
ఇందిరమ్మ కన్న కలలను నిజం చేస్తున్న ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందని మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు. సోమవారం మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కేశవరం గ్రామానికి చెందిన దేవిరాల వీరనారాయణమ్మకి మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ళు పూర్తి కావడంతో గృహప్రవేశ కార్యక్రమంలో మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ పాల్గొని గృహప్రవేశ పూజలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నర్సిములు యాదవ్ మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలతో పేదవారి కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని, ఈ రోజు మేడ్చల్ ఇంచార్జ్ వజ్రెష్ యాదవ్ గారి కృషితో ఈ గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం అని, ఇందిరమ్మ కన్న కళలను రేవంత్ ప్రభుత్వం సాకారం చేస్తుందని సంక్షేమ పథకాల అమలు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మొహమ్మద్ యూసుఫ్, కాంగ్రెస్ నాయకులు కొమురయ్య వెంకటేష్, గాజుల మహేష్, శేఖర్, గుడిసె గణేష్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





## మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి...



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 17):**
మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, డిసిసిబి డైరెక్టర్, పిఎసిఎస్ ఛైర్మన్ కనకం మొగులయ్య, మండల మార్కెట్ కమిటీ ఛైర్మన్ బిఎస్ ఆంజనేయులు పేర్కొన్నారు. మండలకేంద్రంతో పాటు ఆయా గ్రామాల మత్స్యకారులకు సోమవారం చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ. మండలంలో ఆయా గ్రామాల సంఘాల సభ్యులకు 908505 లక్షల చేప పిల్లలను మత్స్యకార సంఘాలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ ఆనందం, మాజీ సర్పంచ్ వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, శ్రీనివాస్, బోయిని కృష్ణయ్య, వేపూరి గోపాల్, బోయిని మాసయ్య, మండల మత్స్యకార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నంబర్ ప్లేట్ లేని వాహనాలపై కఠిన చర్యలు : మల్కాజ్‌గిరి ఏసీపీ చక్రపాణి హెచ్చరిక




**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 17) :**
నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని మల్కాజ్‌గిరి ఏసీపీ ఎస్.చక్రపాణి హెచ్చరించారు. సోమవారం సాయంత్రం పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ రాజు వర్మతో కలిసి ఆయన పెద్ద ఎత్తున వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ చక్రపాణి మాట్లాడుతూ నకిలీ లేదా మార్పులు చేసిన నంబర్ ప్లేట్లతో వాహనాలు నడిపితే చీటింగ్ కేసులు నమోదు చేస్తామని స్పష్టంచేశారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్ట విరుద్ధమని, ప్రమాదాలు జరిగితే వారి తల్లిదండ్రులే శిక్షార్హులవుతారని తెలిపారు.

వాహనం నడిపేటప్పుడు లైసెన్స్, వాహన పత్రాలు తప్పనిసరిగా వెంట ఉండాలని ఆయన సూచించారు. ట్రాఫిక్ నియమాలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాలపరిమితి దాటిన వాహనాలను నడపరాదని, మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. హెల్మెట్ వినియోగం తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీ..



ఉచిత చేప పిల్లలు పంపిణీ చేస్తున్న బిజెపి నాయకులు

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 17):**
ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా మత్స్య కారులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని బిజేపి జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలో మత్స్య కారులకు చేపలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్, అన్నసారం శ్రీశైలం, అంజి, ఆంజనేయులు, ఆయా గ్రామాల మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.